మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



## కంపెనీ విస్తరణలో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణ



ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్న దృశ్యం



పాల్గొన్న నాయకులు, ప్రజలు

**బాలానగర్, జనవరి 10 ప్రభాతవార్త :** బాలానగర్ మండలం మోతిఘనపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల నవదుర్గ బిల్లెట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ తమ కంపెనీ విస్తరణ కొరకు జాయింట్ కలెక్టర్ మోహన్ రావు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సురేష్ బాబుల ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ సమితి, ఎన్జీవో, సామాజికవేత్తల, రాజకీయ నాయకుల, గ్రామస్తుల, చుట్టుపక్క గ్రామ ప్రజల అభిప్రాయాలను సేకరించారు. ప్రజాభిప్రాయ సేకరణలు భాగంగా పలువురు మాట్లాడుతూ కంపెనీ విస్తరణ తమకు సమంజసమేనని కానీ కాలుష్యాన్ని నియంత్రించాలని, మొక్కలను నాటి పెంచాలని, ఉద్యోగరీత్యా స్థానికులకు ప్రాతినిధ్యం ఇవ్వాలని, సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా చుట్టుపక్కల గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఈ సందర్భంగా పలువురు సూచనలు చేశారు. ఇక్కడ జరిగిన కార్యక్రమం అంతా రికార్డు చేయబడుతుందని, ఈ వీడియోని ఢిల్లీకి పంపించి, అక్కడి అధికారులు పరిశీలించాక అనుమతులు ఇవ్వడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ మోహన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ యాజమాన్యం, పర్యావరణ పరిరక్షకులు, ఎన్జీవోలు, సామాజికవేత్తలు, స్థానిక నాయకులు గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నమో వెంకటేశా.. నమో తిరుమలేశా...

**మన్యంకొండలో ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు**

**వైభవంగా శేష వాహన సేవ.. వేలాదిగా తరలివచ్చిన భక్తులు**



మన్యంకొండలో స్వామివారి శేష వాహన సేవ నిర్వహిస్తున్న పురహితులు, భక్తులు

**దేవరకద్ర, జనవరి10 ప్రభాతవార్త :** మన్యంకొండ శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం ఏకాదశి (ముక్కోటి ఏకాదశి) పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ప్రతి ఏడాది దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి వేడుకలను సాంప్రదాయ రీతిలో నిర్వహించారు. దేవస్థానంలో ఉత్తర ద్వారం ద్వారా వెంకటేశ్వర స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. వేడుకల సందర్భంగా దేవస్థానంలోని ఉత్తర ద్వారాన్ని వివిధ రకరకాల పూలు, బంగారు ఆభరణాలతో సర్వాంగ సుందరగా అలంకరించారు. ఈ సందర్భంగా స్వామివారి దర్శనానికి వివిధ ప్రాంతాల నుండి కొన్ని వేల మంది భక్తులు మన్యంకొండ దేవస్థానానికి తరలివచ్చారు. భక్తులు ముందుగా దేవస్థానం కోనేలో పుణ్య స్థానాలు ఆచరించి స్వామివారి దర్శనానికి బారులు తీరారు. అలాగే దేవస్థానం అనుబంధ దేవాలయమైన శివాలయంలో కూడా భక్తులు పూజలు నిర్వహించారు. దిగువ కొండ వద్దనున్న శ్రీ అలివేలు మంగతాయారు, శ్రీ లక్ష్మినరసింహస్వామి దేవాలయంలో కూడా భక్తులు పూజలు నిర్వహించారు. ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని తరలివచ్చిన భక్తులతో మన్యం కొండ దేవస్థానం జనసంద్రమైంది. దేవస్థానం వద్ద ఎక్కడ చూసినా భక్తులే కనిపించారు.

**వైభవంగా శేష వాహన సేవ..**

మన్యం కొండ దేవస్థానంలో శుక్రవారం తెల్లవారుజామున ఏకాదశి (ముక్కోటి ఏకాదశి) వేడుకల సందర్భంగా స్వామివారి పవిత్ర శేష వాహన సేవ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని శేష వాహనంపై ఊరేగించారు. దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న మండపం వరకు శ్రీదేవి, భూదేవి సమేతంగా స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. పురోహితుల వేదమంత్రాలు, భక్తుల హరిణామశ్చరణ, కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందు కదిలింది. వేడుకలకు హాజరైన భక్తులు స్వామివారి సేవను చూసి భక్తి పారవశ్యంతో పులకించిపోయారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని ఉత్తర ద్వారం వద్దకు తీసుకెళ్లి ప్రత్యేక పూజలకు నిర్వహించి దర్శనాలకు భక్తులను అనుమతించారు. అక్కడ కూడా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, మహా మంగళహారతులు నిర్వహించారు.

## తరాలు మారిన.. మారని గిరిజనుల తలరాత

**ఏళ్ల తరబడి భూములను సాగు చేస్తున్న అందని పట్టాలు**

**కలెక్టర్ కార్యాలయానికి పాదయాత్రగా వందల మంది గిరిజన రైతులు**



భూముల పట్టాల కోసం పాదయాత్రగా బయలుదేరిన గిరిజన రైతులు

**ఖిల్లాఘణపురం జనవరి10 ప్రభాతవార్త:** తరాలు మారిన తమ తల రాతలు మారడం లేదని మామిడి మాడ, షాపూర్ గ్రామాలకు చెందిన పలువురు గిరిజన తండాల రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. వందల సంవత్సరాలుగా తమ తాతను ముత్తాతలు సాగు చేస్తున్న రాజాగారుల భూములు పట్టాలు అమలు కావడం లేదని శుక్రవారం రోజు కర్నే తండా తుల్జా భవాని దేవాలయం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు దాదాపు 200 మందికి పైగా రైతులు రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం గిరిజన సేవా సంఘం ఆధ్వర్యంలో పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి వెంకట్ రాములు, మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్ మాట్లాడుతూ నిరుపేదలైన గిరిజనులు భూములు పట్టాలు కాకపోవడంతో ప్రభుత్వం నుండి రావలసిన అన్ని రకాల సంక్షేమ పథకాలను కోల్పోతున్నారని రైతు పెట్టుబడి రైతు రుణమాఫీ రైతు భీమా లాంటి పథకాలకు గిరిజనులు దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇక్కడ కలెక్టర్లుగా విధులు నిర్వహించిన శ్వేతా మహంతి, యాస్మిన్ భాషలు రాష్ట్ర ఉన్నతాధికారులు సిసిఎల్ఏకు భూములు సాగు చేస్తున్న గిరిజన రైతుల వివరాలు వాళ్ళ ఆర్థిక పరిస్థితి పై నివేదిక సీసీఎల్ఏకు అందజేశారు. సీలింగ్ చట్టం ప్రకారం గిరిజన రైతులకు పట్టాలు అందించాల్సి ఉండగా రెవెన్యూ అధికారుల అలసత్వం వల్లనే పట్టాలు రాకుండా పోయాయి. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే గిరిజనులకు పట్టాలు ఇప్పించాలని గిరిజన రైతులు కోరుతున్నారు. భూపట్టాల సాధన కమిటీ కన్వీనర్ కే సక్రు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ రాజు ఎం ఆంజనేయులు, గిరిజన సర్పంచులు కే శాంత, ఇలా నాయక్. ఈ రమేష్ గిరిజన పాండాలకు చెందిన పలువురు నాయకులు రైతులు పాల్గొన్నారు.

## 250 కేజీల నకిలీ అల్లం పేస్ట్ స్వాధీనం



**గద్వాల, జనవరి10 ప్రభాతవార్త :** పట్టణంలోని గంజిపేట సితార ఇండస్ట్రీస్ లో నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్న వారిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్సై కళ్యాణ్ కుమార్ బృందం తనిఖీలు 100 కేజీల నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్ ,రసాయనాలు స్వాదీనం చేసుకున్నారు. అమీర్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. హైదారాబాద్ కాటేదాన్ నుంచి గద్వాలకి బొలెరో వాహనంలో తెచ్చిన 150 కేజీల నకిలీ అల్లం, వెల్లుల్లి, పేస్ట్ స్వాధీనం మరో ఇద్దరిపై కేసు నమోదు చేశారు.

## పోటెత్తిన భక్తులు

# భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి

### కిటకిటలాడిన వెంకటేశ్వర స్వామి ఆలయాలు



మహబూబ్‌నగర్‌లోని వెంకటేశ్వర ఆలయంలో దర్శనం కొసం వేచియున్న భక్తులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 10 ప్రభాతవార్త:** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉత్తర ద్వారం గుండా విష్ణు మూర్తిని దర్శించుకునేందుకు శుక్రవారం తెల్లవారు జాము నుంచే భక్తులు ఆలయాల దగ్గర బారులు తీరారు. పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. వైకుంఠ ఏకాదశి రోజున విష్ణువును దర్శించుకుంటే వైకుంఠ ప్రాప్తి లభిస్తుందని భక్తుల నమ్మకం. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వెంకటేశ్వర స్వామి ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాటన్ మిల్లు వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద భక్తులు బారులు తీరారు. జడ్చర్ల లోని వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు వేకువజాము నుండే పోటెత్తారు. అదేవిధంగా జడ్చర్ల పెద్దగుట్ట రంగనాయక స్వామి ఆలయ వద్ద వైకుంఠ ద్వార దర్శన భాగ్యం కల్పించడంతో భక్తులు వందలాదిగా స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ పరిరక్షణ సమితి అధ్యక్షుడు కాల్వరామ్‌రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బందులు కాకుండా ఏర్పాట్లు చేశారు.

**ఉత్తర ద్వారము ద్వారా శ్రీ స్వామి వారిని దర్శించుకున్న గద్వాల ఎమ్మెల్యే దంపతులు**



**గద్వాల, జనవరి 10 ప్రభాతవార్త :** గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పాగుంట లక్ష్మి వెంకటేశ్వర్ స్వామి దేవాలయంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారము ద్వారా శ్రీ స్వామి వారిని ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి, కృష్ణమోహన్ రెడ్డిలు దంపతులు దర్శించుకున్నారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులతో పొందడం జరిగింది. ఎమ్మెల్యే దంపతులకు వేద పండితులు, శాలువా కప్పి ,అక్షింతలు వేసి ఆశీర్వదించిన జరిగింది. గద్వాల నియోజకవర్గం ప్రజలందరికీ ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు ముక్కోటి దేవతలతో కలిసి స్వామి భూలోకానికి వచ్చే శుభ సందర్భం వైకుంఠ ఏకాదశి పరమ పవిత్రమైన శుక్రవారం ఉత్తర ద్వారం నుంచి స్వామిని దర్శించుకుంటే జన్మజన్మల పాపాలు తొలగిపోయి పుణ్య లోకాలు ప్రాప్తిస్తాయని ప్రతీతి శుక్రవారం ముక్కోటి ఏకాదశి రోజు విష్ణుదర్శనం తర్వాత పూజచేసి ఉపవాసం ఉంటే అఖండ ఐశ్వర్యం సిద్ధిస్తుందంటారు. ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సిరిసంపదలతో, రైతులకు అన్ని రంగాల ప్రజలు అభివృద్ధి చెందే విధంగా శ్రీ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ఉండాలని మనస్ఫూర్తిగా స్వామివారిని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, మాజీ జడ్పీటీసీలు పద్మ వెంకటేశ్వర రెడ్డి, రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, సింగిల్ విండో డైరెక్టర్ రఘు కుమార్ శెట్టి, నాయకులు ఉరుకుంద, శేఖర్ రెడ్డి, రాజేష్, చంద్రశేఖర్, శేఖర్ రెడ్డి, గోపాల్ రెడ్డి అమరేష్, సంతోష్, గోవింద, మండలం యూత్ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**ఉత్తర ద్వారం దర్శనం చేసుకున్న**

**ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దంపతులు**



**పెబ్బేరు జనవరి 10 ప్రభాతవార్త :** శ్రీరంగాపురం మండల కేంద్రం నందు గల శ్రీ శ్రీ శ్రీ రంగనా యక స్వామి దేవాల యం నందు తెల్లవారు జామున వైకుంఠ ము క్కోటి ఏకాదశి ఉత్తర ద్వారం దర్శనం మోక్షం మార్గం సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వైకుంఠ ఉత్తర ద్వారా దర్శనంను దర్శించుకోవడం జరిగింది. వైకుంఠ ఉత్తర ద్వారం దర్శనం సందర్భంగా ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, పెబ్బేరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, బీరం రాజశేఖర్ రెడ్డి, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, రాజాగౌడ్, జె ఆశన్న, యాపర్ల రామ్ రెడ్డి, కౌన్సిలర్ బ్రహ్మం, యుగంధర్ రెడ్డి, డి మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న కూచకుల్ల కుటుంబం

**- యోగా గురువు రాందేవ్ బాబాను కలిసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 10 ప్రభాతవార్త:** ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదినాన శుక్రవారం కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారినీ దర్శించుకున్న శాసనమండలి సభ్యులు కూచుకుల్ల దామోదర్ రెడ్డి, నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుల్ల రాజేష్‌రెడ్డి దంపతులు, ఎమ్మెల్యే సోదరుడు రాకేష్‌రెడ్డి దంపతులు ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా స్వామివారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకుని ఆ శ్రీనివాసుని ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి తెలిపారు. తిరుమలలో ప్రముఖ యోగా గురువు రాందేవ్ బాబాను కలిసారు.



యోగా గురువు రాందేవ్ బాబాతో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

### ఉత్తరద్వార దర్శనం మోక్షదాయకం

**విఠలేశ్వర పాండురంగ స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి క్రైమ్ జనవరి 10 ప్రభాతవార్త :** ఉత్తరద్వార పర్వదినం సందర్భంగా శుక్రవారం పట్టణ బ్రాహ్మణ వీధిలో ఉన్న విఠలేశ్వర పాండురంగ స్వామిని వార్డు కౌన్సిలర్ బండారు. కృష్ణ ఆహ్వానం మేరకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఉత్తరద్వారం దర్శనం మోక్షదాయకం అని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండే విధంగా ఆశీర్వదించాలని పాండురంగ స్వామినీ వేడుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణ శర్మ, మురళీ శర్మ సాదరంగా ఆహ్వానం పలికి ఘనంగా సన్మానించారు. నిరంజన్ రెడ్డి వెంట వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, కె మాణిక్యం, ఉంగ్లమ్ తిరుమల్, నాగన్న యాదవ్, చిట్యాల రాము, డాక్టర్ డ్యానియల్, పి శ్రీనివాసులు, భరత్ తదితరులు పాల్గొన్నారు.



స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

## మెనిఫెస్టోలో ప్రకటించిన విధంగా వేతనాన్ని అందించాలి

**- ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్ల ధర్నా.. - సిఐటీయు జిల్లా అధ్యక్షుడు బి.ఆంజనేయులు**



క్యాంప్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, జనవరి 10 ప్రభాతవార్త:** తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆశ వర్కర్లందరూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సిఐటీయు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, ఎన్నికల ముందు సెప్టెంబర్‌లో 15 రోజులు సమ్మె చేశారని, అదేవిధంగా ఫిబ్రవరి 9న, జూలై 30న, డిసెంబర్ 10న అనేక రూపాల్లో నిర్వహించినటువంటి ఆందోళనల సందర్భంగా ఆరోగ్య శాఖ కమిషనర్ ఇచ్చిన హామీలను, అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లు సమయపాలన లేకుండా నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజల ఆరోగ్యాలు కాపాడటం కోసం పనిచేస్తున్న వీరికి పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం మట్టి ఖర్చులు రూ.50 వేలు, ఇన్సూరెన్స్ రూ.50లక్షలు ఆదివారం సెలవులు, పండుగ సెలవులు, నిర్ణయిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని అదేవిధంగా ప్రసూతి సెలవులు కల్పించాలన్నారు. ఆశాలతో పారితోషికం లేని పనులు చేయించకూడదని క్వాలిటీ యూనిఫార్మ్స్ ఎండాకాలం కాటన్ యూనిఫామ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిసెంబర్లో రాష్ట్రవ్యాప్తంగా ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఆశ వర్కర్ల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి తెలంగాణ మొత్తం 33 జిల్లాల్లో సభలు నిర్వహించారని, ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించాలని లేదంటే బడ్జెట్ సమావేశాల సందర్భంగా చలో అసెంబ్లీ కార్యక్రమం చేపడతామని తెలిపారు. అనంతరం సమస్యలతో కూడినటువంటి వినతిపత్రాన్ని అసెంబ్లీలో ఆశాల సమస్యలపై మాట్లాడాలని ఎమ్మెల్యే తిరుపతి వెళ్ళినందున మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ అందించారు. ధర్నాకు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పులిజాల పరుశురాములు, బహుజన నాయకులు కానుగుల జంగయ్యలు పాల్గొని మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు స్వప్న, జిల్లా నాయకురాలు రాఫికా సుల్తానా, చంద్రకళ, నర్మదా, సుభద్ర, వసంత, అనిత వివిధ మండలాలకు చెందిన సుజాత, విమల, మాధవి, కవిత, అనిత, అలివేలు, గౌరీ, నాగమణి ,గీతా తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో డయల్ 100 సేవలు కీలకం

**నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**

**నారాయణపేటటౌన్, జనవరి10 ప్రభాతవార్త:** సంఘటన స్థలాలకు వీలైనంత త్వరగా చేరుకోవాలి. బాధితుల సమస్యలను పరిష్కరించే దిశగా విచారణ చేపట్టాలి ఆపదలో ఉన్న ప్రజలకు తక్షణమే సహాయ సహకారా లు అందించే సదుద్దేశంతో ప్రారంభించబడిన డయల్ 100 సేవల నిర్వహ ణపై జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ బ్లూ కోర్ట్స్, పెట్రో కార్ సిబ్బందికి, కంట్రోల్ రూమ్ పోలీసులకు దూరదృశ్య మధ్యమం ద్వారా ప్రత్యేక సమా వేశం ఏర్పాటు చేసి వారు చేయవలసిన విధులు, పాటించవలసిన నియ మాల కీలక సూచనలు చేయడం జరిగింది. ఈసందర్భంగా ఎస్పీ ప్రతిరో జు ఎలాంటి సమస్యలపై డయల్ 100 కాల్స్ వస్తున్నాయా వచ్చినప్పుడు ఏం చర్యలు తీసుకుంటున్నారని ఎస్పీ సిబ్బందిని అడిగి తెలుసుకొని పలు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతలను కాపాడటంలో మరియు సమస్యలతో ఉన్న ప్రజల నుండి వచ్చే డయల్ 100 కాల్స్ పట్ల వేగవంతంగా స్పందించి అతి త్వరగా సంఘటన స్థలానికి చేరుకుని బాధితుల సమస్యలకు పరిష్కారం అందించే దిశగా డయల్ 100 పోలీసులు కృషి చేయాలని ఎస్పీ తెలిపారు. డయల్ 100 కాల్స్ వచ్చినప్పుడు హైదరాబాద్ కంట్రోల్ రూమ్ నుండి నేరుగా డయల్ 100 డ్యూటీలో ఉన్న పిసికి, ఎస్హెచ్ఓ కి, కంట్రోల్ రూమ్ కి సమాచారం వస్తుందని వాటిని వెంటనే గుర్తించి సంఘటన స్థలానికి డయల్ 100 పోలీసులు చేరుకునే విధంగా అందరూ చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా డయల్ 100కాల్ వచ్చినప్పటినుండి త్వరగా సంఘటన స్థలాలకు చేరుకునేంతవరకు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సంఘటన స్థలానికి చేరుకున్న తర్వాత బాధితులకు న్యాయం చేకూరే విధంగా విచారణ చేపట్టాలని, సమస్య పెద్దదైతే ఉన్నతాధికారులకు సమాచారం అందించి స్టేషన్ సిబ్బందిని వినియోగించుకొని సమస్యను పూర్తిచేయాలని సూచించారు. జిల్లా పోలీసులు అతి తక్కువ సమయంలో సంఘటనా స్థలాలకు చేరుకోవా లని సూచించారు. డయల్ 100 వినియోగించే టాబ్‌లను జాగ్రత్తగా వినియోగించి 24గంటలు నెట్వర్క్‌లో అందుబాటులో ఉండేవిధంగా చూసుకుంటూ, అనవసరమైన ఇతర ఏఅప్లికేషన్లను వినియోగించకుండా ఉండాలన్నారు. రాత్రి సమయాలలో, ముఖ్యంగా పట్టణాల ప్రాంతాలలో గస్తీలు నిర్వహిస్తూ ఎటువంటి ఆసాంఘిక సంఘటనలు జరగకుండా పర్యవేక్షించాలని సూచించారు. కంట్రోల్ రూమ్ సిబ్బంది 24గంటలు అప్రమత్తంగా ఉంటూ మొబైల్ ద్వారా, టాబ్లెట్‌ద్వారా, లేదా సెట్‌ద్వారా కమ్యూనికేషన్ సమాచారాన్ని సంబంధిత సిబ్బందికి చేరవేసి ప్రజల వద్దకు చేరుకునే విధంగా క్షేత్రస్థాయిలో పర్య వేక్షణ నిర్వహించాలని సూచించారు. అలాగే వాహనాలకు రిపేర్లు ఉంటే వాటికి సంబంధించిన రిక్వెషన్ లెటర్ పంపించి త్వరగా ఎంటిఓ ద్వారా చేయించుకోవాలని సూచించారు. వాహనాలకు సంబంధించి ప్రతినెల కండిషన్, రిపేర్లు మొదలగువి తనిఖీ చేయాలని ఎంటీఓకు సూచించారు. ఈకార్యక్రమంలో ఐటీకోర్ టీమ్, జిల్లాలోని బ్లూకోట్స్, పెట్రోకార్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ అప్రకటిత టికెట్ల ధరల పెంపు

**- హైదరాబాద్ అప్‌ట్రిప్ రు.150, డౌన్ ట్రిప్ రు.210**

**- ఇదెక్కడి చోద్యమంటున్న సగటు ప్రయాణికుడు**

**భూత్పూర్, జనవరి 10, ప్రభాతవార్త :** పండుగ పూట ప్రయాణీకుడికి ఆర్టీసీ భారీగా వడ్డించింది. అప్రకటితంగా ఒకపూటకే టికెట్ల రేట్లను అమాంతం పెంచింది. గురువారం ఉదయం హైదరాబాద్‌కు వెళ్లిన ప్రయాణీకుడికి అప్ జర్నీలో రు.150, ఇదే రోజు మధ్యాహ్నం రిటర్న్ జర్నీలో డౌన్ ట్రిప్ రు.210లను ప్రయాణీకుడి ముక్కు పిండి వసూలు చేసింది. ఎప్పుడైనా ఆర్టీసీ టికెట్ల ధరల్ని అర్ధరాత్రి నుంచి పెంచే ఆనవాయితీ ఉంది. ఇందుకు భిన్నంగా ఒక పూటలో అమాంతం పెంచి సగటు ప్రయాణీకుడిని కలవరానికి గురిచేసింది. గంటల సమయంలో ఆర్టీసీ టికెట్ ధరల్ని పండుగ పూట టికెట్టుపై నలభై నుంచి యాభై శాతం పెంచడం ఎంతవరకు సబబని సగటు ప్రయాణీకుడు ప్రశ్నిస్తున్నాడు. అప్ ట్రిప్‌లో రు.150కే హైదరాబాద్‌కు వెళ్లిన తాము డౌన్ ట్రిప్‌లో ఏకంగా రు.60ల వడ్డనతో రు.210లు వసూలు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు.

## మెగా రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న దృశ్యం

**మహబూబ్‌నగర్, జనవరి 10 ప్రభాతవార్త:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మహబూబ్‌నగర్ ఎన్ఎంఐఎంఎస్ యూనివర్సిటీ నిశ్చయ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం పోలేపల్లి సెజ్‌లోని ఎన్ఎంఐఎంఎస్ యూనివర్సిటీలో శుక్రవారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా స్టేట్ చైర్మన్ అజయ్ మిశ్రా హాజరయ్యారు. ఈ మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన నిమ్స్ యూనివర్సిటీ విద్యార్థులను అభినందించారు. అజయ్ మిశ్రా మాట్లాడుతూ తలసేమియా పిల్లలను ఆదుకోవడం మనందరి బాధ్యత అన్నారు. జిల్లాలో 175 మంది తల సేమియా బాధితులు ఉన్నారని వారికి తరచుగా 20 రోజులకు ఒకసారి రక్తం అందించవలసిన అవసరం ఉందన్నారు. యువత ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని సూచించారు. మహబూబ్ నగర్ రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిమ్స్ యూనివర్సిటీ విద్యార్థులు మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషం అన్నారు. అవేర్నెస్ ప్రోగ్రాం రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. మెగా శిబిరంలో మొత్తం 126 బ్లడ్ యూనిట్లు సేకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డా. అశ్విని దేశ్‌పాండే డైరెక్టర్, డా. మహేష్ కుమార్ డిప్యూటీ రిజిస్టర్ డా. శ్రీవిద్య రాఘవన్, స్కూల్ ఆఫ్ బిజినెస్ డా. సుస్మిత మిశ్రా, రెడ్‌క్రాస్ ఎంసీ మెంబర్స్ తిరుపతి రెడ్డి, బాబుల్ రెడ్డి, నిమ్స్ యూనివర్సిటీ నిశ్చయ్ ఆర్గనైజర్స్ ఉదయ్ కుమార్, నిధి, యూనివర్సిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంప్లెక్స్ ఎరువులనే వాడాలని రైతులకు అవగాహన

**ఉప్పునుంతల, జనవరి 10 ప్రభాతవార్త :** రైతులు కాంప్లెక్స్ ఎరువులనే వాడాలని, రైతులు పండించే వరి పంటకు సంబంధించి తీసుకునే జాగ్రత్తలపై మండల విస్తరణ అధికారి చిన్యానాయక్ రైతులకు అవగాహన కల్పించారు. మండలంలోని వెల్టూరు గ్రామ పంచాయతీ ఆవరణలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులకు అవగాహన కల్పిస్తూ పండించిన పంటల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, డిఏపి ఎరువులకు ప్రత్యామ్నాయంగా కాంప్లెక్స్ ఎరువులను వాడాలని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల విస్తీర్ణ అధికారి చిన్యానాయక్‌తో పాటు రైతులు రవీందర్ రెడ్డి, కళావతమ్మ, సుగుణ,రామస్వామి,రాములు,గుద్దటి బాలరాజ్, శ్రీను, మాసయ్య తదితరులు పాల్గొన్నారు.



వెల్టూర్‌లో కరపత్రాన్ని విడుదల చేస్తున్న ఏఈఓ చిన్యా నాయక్

## జాతీయ సైన్స్ ఫేయిర్‌కు ఎంపికైన నివేదిత విద్యార్థి

**కొత్తకోట జనవరి 10 ప్రభాతవార్త :** కొత్తకోట పట్టణ కేంద్రంలో గల నివేదిత హైస్కూల్ పదవ తరగతి విద్యార్థి జి. మణికంఠ, జడ్చర్ల పోలేపల్లి సెజ్ ఎస్.వి.కె.యం పాఠశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ లో అత్యుత్తమ ప్రతిదర్శన కనబర్చి జాతీయ స్థాయి సైన్స్ఎగ్జిబిషన్‌కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థి మణి కంఠ తయారు చేసిన టైమర్‌ను మొబైల్ వాడకం ఉపయోగించడం ద్వారా గంటల తరబడి ఛార్జింగ్ పెట్టడం వలన బ్యాటరీ వేడెక్కడం, పాడైపోకుండా వుంటుందని, ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ కూడా ఉపయోగించవచ్చని వివరించాడు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా నుండి జాతీయ స్థాయికి ఎంపికైన నివేదిత హైస్కూల్ పదవ తరగతి విద్యార్థి జి.మణికంఠ, సైన్స్ ఉపాధ్యాయులను పాఠశాల కరస్పాండెంట్ ఆకుల లక్ష్మి, యాజమాన్య బృందం ప్రిన్సిపాల్ సహచర ఉపాధ్యాయులు అభినందించారు.



విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

## క్యూ ఆర్ కోడ్ స్కాన్‌లను సద్వినియోగం చేసుకోవాలి : ఎస్పి శ్రీనివాస్ రావు

**గద్వాల,జనవరి 10 ప్రభాతవార్త:** పోలీస్ సేవలపై ప్రజలు తమ అభిప్రాయాన్ని తెలియజేసేందుకు ఏర్పాటు చేసినా క్యూ ఆర్ కోడ్ స్కాన్ లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీటిశ్రీనివాసరావు ప్రజలకు సూచించారు. ప్రజలు తమకు అందుతున్న పోలీస్ సేవల గురించి తమ అభిప్రాయం తెలియజేసేందుకు క్యూఆర్ కోడ్ స్టిక్కర్స్‌లను జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్‌లలో,సర్కిల్ కార్యాలయాలలో, డి.ఎస్పికార్యాలయం,జిల్లాపోలీస్ కార్యాలయంలలో అతికించడం జరిగిందన్నారు, ప్రతి పోలీస్ స్టేషన్‌లలో 5 స్టిక్కర్స్ చొప్పున ఏర్పాటు చెయ్యడం జరిగిందని పోలీస్ స్టేషన్ కు వెళ్లిన ప్రజలు వారికి అందుతున్న పోలీస్ సేవల గురించి ఐదు అంశాలు ఫిర్యాదులు/ పిటిషన్, ఎఫ్ఐఆర్, ఈ చాలన్ ట్రాఫిక్ ఉల్లంఘనలు, పాస్ పోర్ట్ ధ్రువీకరణ, ఇతర అంశములు అంశాలలో తమ అభిప్రాయాన్ని స్వచ్ఛందంగా క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి అభిప్రాయాలు తెలియజేయాలని, జిల్లా ప్రజలు ఈ క్యూ ఆర్ కోడ్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పి కోరారు.



జిల్లా ఎస్పీ శ్రీనివాస్‌రావు

## గట్టుకాడిపల్లి గ్రామాన్ని ప్రత్యేక గ్రామపంచాయతీగా గుర్తించాలి

**ఉప్పునుంతల, జనవరి 10 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామపంచాయతీ పరిధిలోని గట్టుకాడిపల్లి గ్రామాన్ని ప్రత్యేక గ్రామపంచాయతీగా గుర్తించాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపిడిఓ కార్యాలయ సిబ్బందికి అందజేశారు. ఆందోళన కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవీందర్‌రావు, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కట్ట గోపాల్ రెడ్డి, గ్రామస్తులు సంతోష్ రెడ్డి, పరశరాములు, జయపాల్ రెడ్డి, రాజశేఖర్, తిరుపతయ్య, రమేష్, మల్లయ్య, కురుమయ్య, శ్రీనివాసులు, శ్రీను, ఎల్లయ్య,సి.హెచ్ సుధాకర్, బింగి పర్వతాలు, తదితరులు పాల్గొన్నారు.



వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

## మామిళ్ళపల్లి కోలాటం బృందానికి మొదటి బహుమతి

**ఉప్పునుంతల,జనవరి10 ప్రభాతవార్త:** యువజన ఉత్సవాలలో నాగర్ కర్నూలు జిల్లాకు మామిళ్ళపల్లి గ్రామానికి చెందిన పంబలి రామస్వామి కోలాటం బృందం అత్యుత్తమ ప్రదర్శన కనబరచడంతో జిల్లాకు మొదటి బహుమతి దక్కింది. ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు మొదటి బహుమతి తీసుకువచ్చినందుకు జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ కుమార్ పంబలి రామస్వామి, జానపద కోలాటం బృందాన్ని శాలువాతో సన్మానించారు. యూత్ ఫెస్టివల్ పార్టిసిపేషన్ సర్టిఫికెట్‌ను అందజేశారు.జాతీయయువజన వ్యవహారాలు క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జనవరి 12 నుంచి 16వరకు యువజనఉత్సవాలను నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా ఆయా రాష్ట్రాల నుండి ప్రతిభ కనబరిచిన జానపద, కోలాట,నృత్య కళాబృందాలను ఎంపికచేసి దేశ రాజధాని ఢిల్లీలో జరిగే యూత్ ఫెస్టివల్‌లో పాల్గొననున్నారు. కళా ప్రదర్శనలతో పాటు యూత్ సమ్మిట్‌లను నిర్వహించనున్నారు.ఇందులో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా మామిళ్ళపల్లి గ్రామానికి చెందిన పంబలి రామస్వామి బృందం ఢిల్లీకి బయలుదేరేందుకు ఏర్పాట్లను పూర్తి చేశారు. యువజన ఉత్సవాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నాగర్ కర్నూల్ జిల్లాకు మామిళ్ళపల్లి గ్రామానికి పేరు తీసుకువచ్చిన కోలాటం బృందాన్ని గ్రామ ప్రజలు ఆయా పార్టీల నాయకులు అధికారులు అభినందించారు.



ఢిల్లీ బయలుదేరిన మామిళ్ళపల్లి కోలాట బృందం

## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**మక్తల్,జనవరి 10 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైద్యశాఖ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించడంతో పాటు వారికి ఫిక్స్ వేతనాన్ని అందించాలని తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు జి. వెంకట్రామ్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆశ వర్కర్లతో కలిసి స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుంచి ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి నివాసం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రవికుమార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి.ఆంజనేయులు, గోవిందరాజ్, రమేష్, గౌరమ్మ, మహేందర్, ఆశ వర్కర్లు యశోద, ఇందిరా, అమీన బేగం, శివమ్మ, బాలమణి, పద్మ, అంజమ్మ, శాంతమ్మ, అంజమ్మ, అనురాధ, శాంతమ్మ, సుజాత, లక్ష్మి, అనురాధ, వెంకటమ్మ, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం సమర్పిస్తున్న ఆశాలు

## గెస్ట్ హౌస్ కాంపౌండ్ వాల్ భూమి పూజ

**మద్దూర్, జనవరి 10 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో శుక్రవారం గెస్ట్ హౌస్ భవనానికి భూమి పూజ కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ బీమ్లు పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రూ. 17 లక్షలతో నిర్మించనున్న ఈ కాంపౌండ్ వాల్‌కు భూమి పూజ చేయడం జరిగిందని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో మద్దూర్ సింగిల్ విండో చైర్మన్ నర్సింలు, ఏఈ విలోక్, మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గుత్తి పురుషోత్తం, బజారి మల్లికార్జున్, కాంట్రాక్టర్ చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తుంది : మక్తల్ ఎమ్మెల్యే వెల్లడి

**ఆత్మకూరు జనవరి 10 ప్రభాతవార్త :** ప్రజాపాలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అన్నారు శుక్రవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఆక్సిజన్ పార్కును ప్రారంభించారు. అనంతరం పురపాలక సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి విభాగ్యని సెంటర్ లైటింగ్ సిస్టంను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి అవినీతికి తావు లేకుండా అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని అందులో భాగంగానే మక్తల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టినట్లుగా ఆయన వెల్లడించారు. ఆత్మకూరు పట్టణంలో గత కొన్ని సంవత్సరాలుగా సెంటర్ విభాగిని లైటింగ్ సిస్టం లేకపోవడం చేత పాదచారులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్న విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేస్తూ ప్రభుత్వం ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తుందని రాజకీయాల కతీతంగా అభివృద్ధిని కొనసాగించేందుకు అందరూ ప్రభుత్వానికి తోడ్పాటున అందించాలని ఆయన కోరారు. అనంతరం ఆత్మకూరు లోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ప్రభుత్వం మహిళలను అన్ని రంగాలలో తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతుందని మహిళలు సద్వినియోగపర్చుకొని ఆర్థికంగా రాజకీయంగా ఎదిగేందుకు తమ వంతు పాత్ర పోషించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రీ ,రవికుమార్ యాదవ్ ,మున్సిపల్ కమిషనర్ శశిధర్ ,ఆత్మకూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ ,మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా ,మక్తల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజు యాదవ్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్ ,ఆత్మకూర్ పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు వెంకటన్న ,గణేష్ ,నాగేశ్వర్ ,దామోదర్ ,మహేష్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఆక్సిజన్ పార్కును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



ఎంపీడీఓ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మున్సిపల్ చైర్ పర్సన్

# వనపర్తి జిల్లా పరిధిలో చైనా మంజా నిషేధం

### చైనా మాంజా విక్రయించిన, వినియోగించిన చట్టపరమైన చర్యలు : జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి క్రైమ్ జనవరి 10 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా పరిధిలో చైనా మాంజ పై నిషేధం విధించడం జరిగిందని, జిల్లాలో ఎవరైనా చైనా మంజా అమ్మిన, దాని వలన ఎవరికైనా ప్రమాదం జరిగిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఒక ప్రకటనతో తెలిపారు. రాబోయే సంక్రాంతి పండగ సందర్భంగా చైనా మాంజ ఎక్కువగా విక్రయించే దుకాణాలపై అధికారులు తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని,నైలాన్, సింథటిక్ దారాలతో తయారు చేసే ఈ చైనా మాంజాలతో పర్యావరణానికి విపత్తుగా మారడంతో పాటు చైనా మాంజ వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, చైనా మాంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని అన్నారు. చైనా మాంజను ఉపయోగించి గాలి పటాలు ఎగురవేసే క్రమంలో ఎన్నో పక్షులు, సాధారణ ప్రజలు కూడా ప్రమాదానికి గురవుతారు. అదే క్రమంలో గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు కూడ ప్రమాదానికి గురైన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఈ నేపథ్యంలో చైనా మంజా నిషేదించాం అని ఎస్పి తెలిపారు. చైనా మాంజాపై రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించింది. పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం అమ్మినా, కొనుగోలు చేసినా నేరమే. చైనా మాంజాను అమ్మితే ఏడేళ్ల జైలు, రూ.10 వేల జరిమానా కూడా వుంటుంది అని తెలిపారు. జిల్లా పరిధిలో అన్ని ప్రాంతాల్లో చైనా మాంజా విక్రయాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతోందని ప్రధానంగా ప్రజలు సైతం చైనా మాంజా వినియోగించకుండా ఎవరికి హాని కలగని సాధారణ దారంతో గాలిపటాలను ఎగురవేసుకోవాలని, అలాగే ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తున్న, వినియోగిస్తున్న డయల్ 100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలనీ జిల్లా ఎస్పీ గారు ప్రజలకు సూచించారు.



జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఫైల్ ఫోటో

# సామాజిక స్పృహ ప్రతి ఒక్కరి బాధ్యత : కళాశాల ప్రిన్సిపల్

**ఆత్మకూరు జనవరి 10 ప్రభాతవార్త :** సమాజంలో సామాజిక స్పృహ కల్పించి ప్రజలను చైతన్య పరచడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని ఆత్మకూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ భాగ్య వర్ధన్ రెడ్డి బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దిలేటి తదితరులు అన్నారు. శుక్రవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని శ్రీవాణి పాఠశాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శ్రీవాణి పాఠశాల యాజమాన్యం ముగ్గుల పోటీలను ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయమని ఈ పోటీలలో విద్యార్థినులు కేవలం రంగవల్లులు మాత్రమే కాకుండా సామాజిక స్పృహ కలిగించే విధంగా రుణ హత్యలు నివారించాలంటే ఆడపిల్లలకు సంరక్షణ చేపట్టాలంటూ స్పృహ కలిగించే విధంగా రంగవల్లులు వేయడం చాలా శుభ పరిణామం అన్నారు. విద్యార్థినులు చదువుతోపాటు సమాజ మార్పు కోసం కూడా తమ వంతు కృషి చేసే విధంగా ప్రయత్నాలు కొనసాగించాలని వారు సూచించారు. అనంతరం ముగ్గుల పోటీలలో విజేతలైన శరణ్య ,రోజా, వాసంతి తదితరులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవాణి పాఠశాల యాజమాన్యం విశ్వేశ్వర్ ఉపాధ్యాయ బృందం వాసంతి, రఘు ,నాగలక్ష్మి తదితరులతో పాటుగా పలువురు సిబ్బంది పాల్గొన్నారు.



శ్రీవాణి పాఠశాల ఆవరణలో సామాజిక స్పృహ కలిగించే విధంగా ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

# ప్రభుత్వ కళాశాల వార్షికోత్సవ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి

**గద్వాల జనవరి 10 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలలో ముఖ్యాతిథిగా ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి హాజరయ్యారు. ఎమ్మెల్యే సతీమణి కి కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. తర్వాత విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి మాట్లాడుతూ గతంలో ఆడపిల్లలు చదువుకోవాలని ఉన్న ఇబ్బందులు పడేవారని, కానీ ఇప్పుడు ఎమ్మెల్యే గ్రామీణ ప్రాంతంలోని ఆడపిల్లలు దూర ప్రాంతాలకు వెళ్లి అవసరం లేకుండా గద్వాల లోని ప్రభుత్వ బాలికల కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాబట్టి ప్రతి ఒక్క అమ్మాయి చదువుకోవాలన్నారు. చదువుకోవడం వలన ఉపయోగాలు ఉన్నాయన్నారు. మన కాళ్ళ పైన నిలబడి భవిష్యత్తులో, మనుషులతో సమానంగా స్త్రీలు కూడా అన్ని రంగాలలో రాణించాలని కోరారు. కళాశాలలో గత సంవత్సర వార్షిక ఫలితాలలో, ఉత్తమ ఫలితాలు సాధించిన పేద విద్యార్థులకు ఎంసెట్, డైట్ సెట్ మెటీరియల్ డొనేట్ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా గత మూడు రోజులుగా వివిధ రకాల ఆటల పోటీలు ,ఆడి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఆడపిల్లలు తమ విలువ ఏమిటో తెలుసుకొని, సమయాన్ని వృథా చేయకుండా శ్రద్ధతో మంచిగా చదువుకొని త్వరలో జరగబోయే పరీక్షల్లో మంచి ఉత్తీర్ణతను సాధించి మీ తల్లిదండ్రులకు మీ కళాశాలకు మన గ్రామానికి, గద్వాల ప్రాంతానికి, మంచి, మంచి,పేరు ప్రతిష్టలు తెచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా ఇంటర్ విద్య అధికారి హృదయం రాజు, ప్రిన్సిపాల్ కృష్ణ, ప్రభుత్వ జూనియర్ కళాశాల కో ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ వీరన్న, జిల్లా అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, మహిళా నాయకురాలు రాధమ్మ, మధుమతి, కళాశాల బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను ఉద్దేశించి మట్లాడుతున్న బండ్ల జ్యోతి ప్రిన్సిపల్ కృష్ణ, జిల్లా అధికారి హృదయ రాజు

# వరి తెగుళ్ల నివారణకు చర్యలు తీసుకోండి : అధికారి జాస్మిన్

**కొత్తకోట జనవరి 10 ప్రభాతవార్త:** ప్రస్తుతం నాటు వేసిన వరి చేళ్లలో తెగుళ్ళు సోకి వరి వంగడాలు పాడవుతున్నాయని వాటి నియంత్రణకు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి జాస్మిన్ అన్నారు. శుక్రవారం కొత్తకోట మండలం ఆమడబాకుల గ్రామంలోని పంట పొలాలను పరిశీలించారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితిలో నాటువేసిన వరిచేళ్లలో సల్ఫేట్ ఇంజూరి (గంధకం దుష్ప భావం) గమనించారు. దానియొక్క లక్షణాలు వేర్లు నల్లబారడం, ఆకులు పసుపురంగులో మారడం, క్రమంగా మొక్క చనిపోవడం జరుగుందని వ్యవసాయ అధికారి తెలిపారు. దీని కారణంగా సూక్ష్మదాతు లోపాలు (జింక్,మ్యాంగానిస్,ఇనుము)ఏర్పడుతాయాన్ని తెలిపారు. దీనిని నివారించుటకు వరి నాటిన 15రోజుల వరకు నీరుపెట్టి తీస్తూ ఆరుతడిలాగా పారించాలని సూచించారు. సూక్ష్మదాతు లోపాల నివారణ కోసం జింక్ ఈడీటీఏ 12 శాతం, 2 గ్రాములు ఒక లీటర్ నీటిలో, ఫార్ములా 4, 3 గ్రాముల ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలనీ సూచించారు. అలాగే వేరు కుళ్ళు తెగులు నివారణకు కర్బండాజిమ్ 12 శాతం, మాంకోజెబ్ 63 శాతం, 2 గ్రాములు ఒక లీటర్ నీటికి లేదా రెడోమిల్ గోల్డ్ 1.5 గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారీ చెయ్యాలని చెప్పారు. కాండం తొలుచు పురుగు నివారణకు క్లోరో 50 ఈసి 1.5మిల్లి లీటర్ ఒక లీటర్ లేదా అల్లిక 1 మిల్లి లీటర్ ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారీ చెయ్యాలని కోరారు.



పంట పొలాలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి

# విద్యార్థులకు మోడల్ పేపర్ తయారు చేసిన జిహెచ్ఎం మల్లికార్జున్

### జిల్లా విద్యాశాఖ అధికారిచే ప్రారంభం

**పెబ్బేరు జనవరి 10 ప్రభాతవార్త :** రెండు నెలలలో జరగబోయే పదవ తరగతి పరీక్షల కోసం విద్యార్థులను సన్నద్ధం చేయడంలో, ప్రేరణ కలిగించడంలో తన వంతు పాత్రగా నిరంతరం శ్రమించే జడ్.పి.హెచ్.ఎస్ వై శాఖాపూర్ గెజిటెడ్ హెడ్మాస్టర్ టీ మల్లికార్జున్ "ఎస్ ఎస్ సి బయాలజీ గ్రేడ్ బూస్టర్ " పేరుతో రూపొందించిన ఎస్ ఎస్ సి బయాలజీ మోడల్ పేపర్స్ బుక్ లెట్ ను జిల్లా విద్యాశాఖ అధికారి మహమ్మద్ గని శుక్రవారం రోజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి మల్లికార్జున్ చేస్తున్న కృషిని అభినందిస్తూ, ఈ జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయులలో వారు ఒకరని కితాబునిచ్చారు. డిసిఈబి సెక్రటరీ చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులను పదవ తరగతి పరీక్షలకు పూర్తిస్థాయిలో సన్నద్ధం చేయడానికి యాక్షన్ ప్లాన్ అమలవుతున్న టైలో వారు రూపొందించిన ఈ పుస్తకం కచ్చితంగా విద్యార్థుల గ్రేడును పెంచుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏసిజిఈ గణేష్ కుమార్, ఎఎ ఓ మహానంది వనపర్తి విద్యాధికారి మద్దిలేటి, జిహెచ్ఎంలు శంకరయ్య, ఉమాదేవి, సెక్టోరియల్ ఆఫీసర్ చంద్రశేఖర్, డిఎస్ఓ శ్రీనివాసులు బయో సైన్స్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, పద్మ, శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.



బాలాజీ మోడల్ పేపర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి

## అంగరంగ వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



అంగరంగ వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**పెబ్బేరు జనవరి 10 ప్రభాతవార్త:** వైకుంఠ ఏకాదశి పర్వదినం రో జు పెబ్బేరు పట్టణం, కిష్టారెడ్డి పేట నందు వందల సంవత్సరాల నాటి శ్రీ శ్రీ శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయాల్లో తెల్లవారు జామున 4 గంటల నుండి స్వామివారికి పంచామృత అభిషేకం, విశేష పూజ, అలంకరణ, పల్లకి యుక్తంగా వైకుంఠ ద్వారా పూజ, వైకుంఠ ద్వారా దర్శన భాగ్యం, పుష్పార్చన, తులసి అర్చన, మహామంగళ హారతులు, తీర్థ ప్రసాద వితరణ, కుంకుమార్చన కార్యక్రమాలు భక్తుల రాకతో అంగరంగ వైభా వంగా జరిగాయని భక్తులకు ఇబ్బందులు కలగకుండా ముందు జాగ్రత్తగా ఆలయ కమిటీ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ భూమి పరిరక్షణ సమితిభక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ విద్యార్థులకు నాలుగు నెలలపాటు ఉచిత శిక్షణ

**గద్వాల,జనవరి 10 ప్రభాతవార్త :** తెలంగాణ మైనారిటీ సంక్షేమ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో గ్రూప్1,2,3,4, ఆర్ఆర్‌బి, ఎస్ ఎస్ సి, బ్యాంకింగ్ ఇతర ఉద్యోగాల భర్తీకై పరీక్షల నిమిత్తం నాలుగు నెలల పాటు ఉచిత శిక్షణ తరగతులు ఈనెల 15 వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి యం.పి. రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న మైనారిటీ నిరుద్యోగ యువత దరఖాస్తుకు సంబంధిత ధృవ పత్రాలను జత చేసి ఈనెల 15వ తేదీ సాయంత్రం 5.00 గం.లోగా జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయము, రూమ్ నెం.8 ఐ డి ఓ సి కాంప్లెక్స్ నందు సమర్పించాలని ఆయన కోరారు.

## గీతాంజలి స్కూల్లో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



విద్యార్థులు ఉపాధ్యాయులైన దృశ్యం

**మద్దూర్, జనవరి 10 ప్రభాతవార్త :** మద్దూరు మండల కేంద్రంలో గీతాంజలి హైస్కూల్లో శుక్రవారం రోజు విద్యార్థులే ఉపాధ్యాయులై విద్యార్థినీ విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యాశాఖ మంత్రిగా వద్ల వైష్ణవి, కలెక్టర్‌గా అంజుమ్, డీఈవోగా శిల్ప, ఎంఈఓగా అక్షర, గంగా హోదాలు నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పాఠశాల ఆవరణలో ముగ్గులు వేయడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వెంకటయ్య, వైస్ ప్రిన్సిపాల్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్లకు సన్మానం

**బిజినేపల్లి జనవరి 10 ప్రభాతవార్త:** బిజినేపల్లి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇటీవలే మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్‌గా నియామకం కావడంతో వారికి ముస్లిం మైనార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతన డైరెక్టర్లు వాల్యా నాయక్, నజీర్ లను డిసిసి ఉపాధ్యక్షులు ముక్తార్ బంగారి పర్వతాలు మైనార్టీ నాయకులు బిజినపల్లి మండల ప్రెసిడెంట్ మిద్దె రాములు , సీనియర్ నాయకులు కత్తె ఈశ్వర్, మహమూద్ ఖాన్ మైనార్టీ నాయకులు అంజాత్ వలి కరీం అన్వర్ ,అజ్జు, తదితరులు శాలువాలు కప్పి మిఠాయిలు తినిపించారు.

## క్యాలెండరును ఆవిష్కరిస్తున్న ఎస్సై



నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్సై

**మూసాపేట, జనవరి 10 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్లో గురువారం ఉదయం వార్త నూతన సంవ త్సర క్యాలెండర్ 2025ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మూసాపేట మండల స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ములకల వేణు, కాంగ్రెస్ నాయకులు తిరుపతయ్య గౌడ్, పిసిలు కృష్ణయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల ద్వారా ఉజ్వల భవిష్యత్

**వెల్దండ, జనవరి 10 ప్రభాతవార్త:** క్రీడల ద్వారా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మాజీ సర్పంచ్ గోపాల్‌నాయక్, అంజి నాయకులు అన్నారు. మండల పరిధిలోని నారాయపురం గ్రామంలో ఎన్ పి ఎల్ టు గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం మాజీ సర్పంచ్ గోపాల్‌నాయక్, అంజి నాయక్ క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మంచి భవిష్యత్తు ఇవ్వడంతో పాటు శరీర దేహదారుద్యాన్ని పెంపొంది స్తాయని గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని క్రీడాకారులకు తెలియజేశారు. కార్యక్ర మంలో నర్సింగ్,లక్ష్మిపతి, శ్రీను,నరసింహ,గోపి,రఘు, రంజిత్‌తో పాటు క్రీడాకారులు ఉన్నారు.

## ఇంటి పన్నులను సకాలంలో వసూలు చేయాలి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 10 ప్రభాతవార్త:** ఇంటి పన్నులను అధికారులు సకాలంలో వసూలు చేసి పట్టణాభివృద్ధికి సహకరించాలని మునిసిపల్ కమిషనర్ నరేష్‌బాబు అన్నారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇంటి పన్నులు వసూలు చేయడానికి కొన్ని బృందాలను ఏర్పాటు చేశామని, అధికారులు ఇంటి పనులను సకాలంలో వసూలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదేవిధంగా పట్టణంలోని దుకాణాలకు సంబంధించి ట్రేడ్ లైసెన్స్ తీసుకొని వారిని గుర్తించి లైసెన్స్ తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ అబ్దుల్ సలాం, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళితోపాటు సీనియర్ అసిస్టెంట్‌లు మరియు జూనియర్ అసిస్టెంట్లు, కార్యాలయ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు : బాలానగర్ ఎస్సై

**బాలానగర్, జనవరి 10 ప్రభాతవార్త:** బాలానగర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలు విక్రయించే వారికి చైనా మాంజా దారాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై తిరుపాజీ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గాలిపటాలు ఎగరవేయడానికి ఉపయోగించే చైనా మంజ దారాల వల్ల ప్రజలకు, పక్షులకు ప్రమాదకరంగా మారాయన్నారు. నైలాన్, సింథటిక్ దారాలతో ప్రమాదం పొంచి ఉందని వ్యాపారులు ఈ దారాలను విక్రయించొద్దని తెలిపారు. చైనా మాంజా దారాలు ఎవరైనా అమ్మితే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. గాలిపటాలు ఎగరవేసే పిల్లల పట్ల తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యుత్ స్తంభాలు లేని చోట విశాలమైన ప్రదేశంలో పిల్లలు గాలిపటాలు ఎగరవేయాలని సూచించారు.

## కళ్యాణ మండపం కొరకు స్థల పరిశీలన

**దేవరకద్ర, జనవరి 10 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం చిన్నరాజమూరు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద కళ్యాణ మండపం కొరకు శుక్రవారం బిజెపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డితో కలిసి దేవరకద్ర నియోజకవర్గ బిజెపి పార్టీ ఇంచార్జి కొండ ప్రశాంత్ రెడ్డి స్థలాన్ని పరిశీలించారు. అలాగే దేవరకద్ర రైల్వేస్టేషన్ వద్ద బీసీ కమ్యూనిటీ హాల్ కొరకు కూడా వారు స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ డీకే.అరుణమ్మ వ్యక్తిగత సహాయకుడు రవీందర్‌రెడ్డిల బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి, దేవరకద్ర మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణంరాజు, నాయకులు బాలగౌడ్, నరేష్ చారి, ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు, స్థానిక నాయకులు, దేవరకద్ర బీసీ కాలనీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేషనల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎన్నికైన కల్వకుర్తి జూనియర్ కళాశాల విద్యార్థిని ఆరాధ్య

**కల్వకుర్తి, జనవరి 10 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎంపీసీ సెకండియర్ విద్యార్థిని "ఆరాధ్య" జాతీయ స్థాయిలో జరిగే బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రామిరెడ్డి, బాల్ బ్యాడ్మింటన్ నాగర్‌కర్నూల్ జిల్లా ప్రెసిడెంట్ కుడుముల కిషోర్‌రెడ్డి విద్యార్థుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. కల్వకుర్తి పట్టణానికి చెందిన బ్యాడ్మింటన్ క్రీడాకారుడు దేరంగుల చంద్రమోళి కూతురు ఆరాధ్యను తల్లి దండ్రులు మరియు కళాశాల అధ్యాపకుల ప్రోత్సాహంతో విద్యార్థులు చదువుతో పాటు, మానసిక ఉల్లాసానికి ఆటలు ఎంతో అవసరమని జాతీయ స్థాయిలో "ఆరాధ్య" ఎన్నిక కావడం ఆనందంగా ఉందన్నారు. ఈనెల జనవరి17,18 తేదీల్లో మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో నిర్వంచే పోటీల్లో పాల్గొని విజయం సాధించాలన్నారు. బాల్ బ్యాడ్మింటన్ క్రీడలో రాణించే విద్యార్థులకు ఎల్లవేళలా అండగా ఉంటామని బాల్ బ్యాడ్మింటన్ జిల్లా అధ్యక్షులు కిషోర్‌రెడ్డి పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో ఆరాధ్యను ఎంపిక చేసిన రాష్ట్ర అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వేనయ్య, సదానందంగౌడ్, రమాకాంత్, మల్లేష్, రాజేష్, భీమేష్, లక్ష్మీకాంత్ సాగర్, జుబేర్, బాలరాజ్, పరశురాం, లక్ష్మయ్య, నర్సింహులు, హైమద్ తదితరులు ఉన్నారు.

## అట్టహాసంగా హెచ్‌పిఎల్ సీజన్ 2 క్రికెట్ పోటీలు ప్రారంభం

**గోపాల్ పేట్ జనవరి10 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో హనుమండ్ల గడ్డ ప్రీమియర్ లీగ్ సీజన్ 2 క్రికెట్ పోటీలు శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. హనుమండ్ల గడ్డ కాలనీ పెద్దలు సంగనమోని బాలయ్య, కొంకలి వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, శరత్ బాబులు క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసంతోపాటు స్నేహ సంబంధాలు పెంపొందుతాయన్నారు. యువత క్రీడలపై ఆసక్తి కనబరుస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగాలన్నారు. చెడు వ్యసనాలకు లోను కాకుండా ఆటలపై దృష్టి సారించాలని సూచించారు. టోర్నీ విజేతకు రూ.15 వేలు, రన్నర్ జట్టుకు రూ.10 వేలు, తృతీయ స్థానంలో నిలిచిన జట్టుకి రూ.5వేల నగదుతోపాటు మెమొంటోలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ టోర్నీలో హనుమాన్ల గడ్డ లయన్స్, లెవెన్ వారియర్స్, హనుమండ్ల గడ్డగేమ్ చేంజర్స్, బెంగాల్ టైగర్స్, హనుమండ్ల గడ్డ ఐకాన్ స్టార్స్, ప్రాంచైజీలు పాల్గొన్నాయి. ప్రతిభగల క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి టోర్నీలు దోహదపడతాయన్నారు. అదే విధంగా టోర్నమెంట్ నిర్వాహకులను కాలనీ పెద్దలు అభినందించారు.

## పెద్దదిన్నె వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ జడ్పీ చైర్మన్

**ఇటిక్యాల, జనవరి 10 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్దదిన్న గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి జాతర బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తుండగా శుక్రవారం శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయానికి మాజీ జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య. కాంగ్రెస్ ముఖ్య నాయకులు చేరుకోగా ఆలయ అర్చకులు. మునగాల మాజీ సర్పంచ్ కొప్పుల జయలక్ష్మి నారాయణరెడ్డి దంపతులు, మాజీ సర్పంచ్ జోగుల రవి దంపతులు, మాజీ ఎంపిటిసి సోమిరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనాథ్‌రెడ్డి వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వారిని స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించారు. ప్రత్యేక పూజలో మునగాల మాజీ సర్పంచ్ కొప్పుల జయలక్ష్మి నారాయణరెడ్డి దంపతులు, మాజీ సర్పంచ్ జోగుల రవి దంపతులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమలేష్, సీనియర్ నాయకులు లక్ష్మినారాయణ రెడ్డి, జోగుల రవి, సోమిరెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, జైపాల్ రెడ్డి, ఇటిక్యాల మండల మండల యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాజ్ కుమార్, జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జనరల్ సెక్రటరీ కేఎంఆర్ యేసు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి, రామకృష్ణ, గద్వాల మండలం యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరసింహులు, విజయకుమార్, ఇటికాల మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోండి

### ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవికుమార్

**నారాయణపేట టౌన్, జనవరి 10 ప్రభాతవార్త:** జీవీకే ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నడపబడుతున్న 108 అంబులెన్స్ సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవికుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని 108 అంబులెన్స్ లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంబులెన్స్‌లోని వివిధరకాల పరికరాలు వాటి పనితీరును మందులు, రికార్డులను పరిశీలించడం జరిగింది. కాల్ సెంటర్ నుంచి ఎమర్జెన్సీ కేసు వచ్చిన వెంబడి సిబ్బంది అప్రమత్తంగా ఉండి వెంటనే బయలుదేరి బాధితులను ప్రమాదవస్థలి నుంచి ఆసుపత్రికి తరలించాలని పేర్కొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎవరికైనా ఎమర్జెన్సీ ఉన్నచో 108 నెంబర్‌కు కాల్ చేసి ఉచితంగా అంబులెన్స్ సదుపాయాన్ని పొందగలరని అనవసరంగా ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి డబ్బులను వృధా చేసుకోవద్దని పేర్కొన్నారు. నారాయణపేట జిల్లా పరిధిలోని అందరూ కూడా 108 సేవలను ఉపయోగించుకోవాలని ఆయన పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా ఎగ్జిక్యూటివ్ రాఘవేందర్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్‌లు పైలట్‌లు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన పిడీఎస్‌యు నాయకులు

**నారాయణపేట టౌన్, జనవరి 10 ప్రభాతవార్త :** దామరగిద్ద మండలంలోని కాన్ కుర్తి గ్రామం హైస్కూల్లో పిడిఎస్‌యు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా దామరగిద్ద మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ మెనో ప్రకారంగా నాణ్యమైన భోజన్ని అందించాలన్నారు. పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే అందించాలన్నారు. బిల్లులు సక్రమంగా రాని కారణంగా వంట నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు గురి అవుతున్నారు అన్నారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు మహిపాల్, రాఘవేందర్, మహిపాల్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## పిల్లల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు

### -నాగర్‌కర్నూల్ జిల్లా జడ్జి డి.రాజేష్ బాబు




సమావేశంలో మాట్లాడుతున్న నాగర్‌కర్నూల్ జిల్లా జడ్జి డి.రాజేష్ బాబు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 10 ప్రభాతవార్త:** సమాజంలోని బాలబాలికల సంరక్షణ కొరకు స్నేహపూర్వకమైన న్యాయ సేవలు అందించాలన్న లక్ష్యంతో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ (డీఎల్ఎస్ఏ) ప్రత్యేకమైన కమిటీని ఏర్పాటు చేశామని నాగర్‌కర్నూల్ జిల్లా జడ్జి డి.రాజేష్ బాబు తెలిపారు. గురు,శుక్ర వారాలు రెండు రోజులపాటు ఈ కమిటీలోని సభ్యులందరికీ వివిధ రకాల రిసోర్స్ పర్సన్స్ ద్వారా జెజెపి ఆక్ట్, ఫోక్సో ఆక్ట్, సిడబ్ల్యుసి కమిటీ బాధ్యతలు, డాల్స బాధితులు బాధ్యతలు ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ సంస్థయొక్క బాధ్యతల గురించివివరంగా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. డాల్సా నిర్వహణలో ఏలాంటి తప్పులకు తావివ్వకుండా, స్వచ్ఛందంగా పనిచేస్తూ జిల్లాకు మంచి పేరు తీసుకోవాలని ఈ సందర్భంగా సభ్యులకు సూచించారు. ప్రస్తుతం 18 ఏళ్ల లోపు చిన్నారులు బాధితులుగా, సాక్షులుగా, చట్ట వ్యతిరేకంలో పాల్గొన్న వారుగా గుర్తించినప్పటికీ ఏ సందర్భంలోనూ వాళ్ళకు అవమానం జరగకుండా స్నేహపూర్వకంగా సేవలందించాలన్నారు. ఉజ్వల సఖి, షీటీం, భరోసా,బాల సదన్ తదితర అన్ని రకాల ప్రభుత్వ సేవలను సద్వినియోగంచేసుకొని పిల్లలు ఎదుగుదల కోసం కృషి చేయాలన్నారు. మొదటి రోజు ఏఎస్పి రామేశ్వర్ మాట్లాడుతూ చిన్నారులకు ఏ సందర్భంలోనూ చేతులకు బేడీలు వేయద్దని, రాత్రి వేళల్లో స్టేషన్లో ఉంచుకోవడానికి వీల్లేదన్నారు.పిల్లలతో వ్యవహరించే క్రమంలో యూనిఫామ్ ధరించడం కూడా నిషేధమన్నారు. జేజేబి బోర్డు సభ్యురాలు గిరిజ ప్రీతి మాట్లాడుతూ మూట సహాయం కాకుండా కేవలంమాట సహాయం చేసిసమాజంలోని పిల్లలు, మహిళలు,వృద్ధులుదివ్యాంగులను కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలపై విద్యార్థులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

**నారాయణపేట టౌన్, జనవరి 10 ప్రభాతవార్త:** రోడ్డు భద్రత నియమాలపై విద్యార్థులకు ఆర్టీవో మేఘ గాంధీ, నారాయణపేట సిఐ శివశంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు అవగాహన కల్పించారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ సోషల్ వెల్ఫేర్ స్కూల్ కళాశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా రోడ్డు భద్రత నియమాలుపాటించాలని మీరు మీ తల్లిదండ్రులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని విద్యార్థులచే అధికారులు ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నారాయణపేటలో రోడ్డుప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించి రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షితంగా తమ గమ్య స్థానాలకు చేరుకోవాలని అందుకోసం ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కోరారు.ముఖ్యంగా వాహనాలు నడిపే సమయంలో తల్లిదండ్రులతో పాటు ఉన్నప్పుడు విద్యార్థులు హెల్మెట్ సీట్ బెల్ట్ ఉపయోగించాలని తల్లిదండ్రులకు తెలపాలని కోరారు. అలాగే విద్యార్థులుఅపరిచిత వ్యక్తుల నుండి అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా కొత్త వ్యక్తులు డబ్బులుఆశ చూపిన తినుబండారాలు ఇచ్చిన వాటిని తీసుకోరాదనిఎవరైనా కొత్తవ్యక్తులు లిఫ్ట్ఇస్తామన్నా తీసుకోరాదని వారు చెప్పే మాయమాటలు నమ్మకుండా జాగ్రత్తలు పాటించాలనితెలిపారు.ఎవరైనా ఆపదసమయంలో ఉంటే వెంటనే డయల్ 100కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని అధికారులు సూచించారు.

## దేశంలో పేరు మారని ఒకే పార్టీ సిపిఐ



సిపిఐ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ నేతలు

**వనపర్తి క్రైమ్ జనవరి 10 ప్రభాతవార్త:** సమాజంలో దోపిడీ ఉన్నంతకాలం ఎర్రజెండా సజీవంగా ఉంటుందని పట్టణ సిపిఐ కార్యదర్శి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాలకృష్ణ అన్నారు. శుక్రవారం వనపర్తి లక్ష్మినరసింహ కాలనీలో సిపిఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. దేశంలో పేరు మారని ఒకే పార్టీ సిపిఐ మాత్రమే అన్నారు. దేశంలో ఉన్న ఇతర పార్టీల పేర్లన్నీ రూపాంతరం చెందాయన్నారు. ప్రధాన పార్టీలు జన సంఘం రూపాంతరం చెందిబిజెపిగా మారిందని, జాతీయ కాంగ్రెస్ రూపాంతరం చెంది ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌గా మారిందన్నారు. ఉత్తరప్రదేశ్ కాన్పూర్‌లో 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన సిపిఐ వన్నెల తర్వాత కూడా సిపిఐ పేరుతోనే కొనసాగటం విశేషం అన్నారు. అధికారం లేకపోయినా రాజీ లేకుండా ప్రజల పక్షాన పోరాడుతూ వస్తోందన్నారు. సిపిఐ దేశ స్వాతంత్రం కోసం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కోసం, నైజాం కు వ్యతిరేకంగా భూమికోసంభుక్తి కోసం ప్రజలవిముక్తి కోసం పోరాటం చేసింద న్నారు. ఈ పోరాటంలో 4500 మంది కామ్రేడ్లు అమరులయ్యారన్నారు. కార్మికులు కర్షకులు తాడిత పీడిత ప్రజల కోసం పనిచేస్తున్న సిపిఐలో చేరి ప్రజా సమస్యలపై పోరాడాలన్నారు. పోరాటం లేనిదే ఏ మార్పు జరగదు అన్నారు. రైతు రుణమాఫీ ఉచిత కరెంటు పింఛన్లు పక్కా ఇండ్లు ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవన్నీ సిపిఐ పోరాటం వల్లే వచ్చాయన్నారు. సిపిఐలో చేరి హక్కుల కోసం పోరాడాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు గోపాలకృష్ణ, నాయకులు ఎత్తం మహేష్,చందు,భూమిక, చిన్నకుర్మయ్య,సునీత, ప్రవళిక, నాగమ్మ, అశోక్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ కార్యకర్తల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాలి

### అలంపూర్ ఎమ్మెల్యే విజయుడుకు నియోజకవర్గ ఆశ కార్యకర్తల వినతి



**ఇటిక్యాల, జనవరి 10 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ఆశ కార్యకర్తలకు ఫిక్సిడ్ వేతనం రూ.18 వేలు చెల్లించే విధంగా ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ సమావేశాలలో తమ సమస్యలను వినిపించిపరిష్కరించాలని శుక్రవారం అలంపూర్ నియోజకవర్గంలోని ఆశా కార్యకర్తలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడుకు ఆశ కార్యకర్తలు వినతిపత్రం అందజేశారు. వినతి పత్రంలోవివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఆశా కార్యకర్తలు మాట్లాడుతూ ఏఎన్ఎం ట్రైనింగ్‌పూర్తిచేసిన ఆశకార్యకర్తలకు ఏఎన్ఎం ప్రమోషన్ను కల్పించాలని అదేవిధంగా ఈఎస్ఐ, పిఎఫ్ అమలు చేసే విధంగా చూడాలని మా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు పోవాలని ఎమ్మెల్యే విజయుడును ఆశా కార్యకర్తలు కోరారు. స్పందించిన ఎమ్మెల్యే విజయుడు ఆశా కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి న్యాయం జరిగే విధంగా చూస్తానని ఎమ్మెల్యే ఆశా కార్యకర్తలకు హామీ ఇచ్చారు.

## నాణ్యమైన భోజనం అందించాలి



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

**మక్తల్, జనవరి10 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం అందించి వారికి సరైన పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని మక్తల్ ఎంఈఓఅనిల్‌గౌడ్ అన్నారు.శుక్రవారం మక్తల్ మండలంలోని పంచదేవ్ పహాడ్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం తయారీలో, విద్యార్థులకు వడ్డించడంలో తగిన జాగ్రత్తలుతీసుకోవాలన్నారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యురాలు లక్ష్మి, మాజీ సర్పంచ్ కల్పనా కృష్ణయ్య,గ్రామస్తులురాజు, ఆంజనేయులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకం తల్లి లాంటిది : ప్రముఖ కవి జనజ్వాల

**పెబ్బేరు జనవరి 10 ప్రభాతవార్త:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాపార్ల పాఠశాల శుక్రవారం రోజు లైబ్రరీని సందర్శించిన ప్రముఖ కవి జనజ్వాల ఈ సందర్భంగా విద్యార్థులతో జనజ్వాల మాట్లాడుతూ పుస్తకం తల్లి లాంటిది. ప్రతి విద్యార్థి పుస్తకాలు చదివే అలవాట్లు చేసుకోవాలన్నారు.గాంధీజీ, అంబేద్కర్, లాంటి గొప్ప నాయకులు అందరు పుస్తకాలు చదవడం వల్ల గొప్ప నాయకులు అయ్యారు. మీ స్కూల్ లైబ్రరీ లోని కథల పుస్తకాలు, జాతీయ నాయకుల జీవిత చరిత్ర పుస్తకాలు చదవండి. విద్యార్థులు చదివిన పుస్తకాలు గుర్చి తెలుసుకున్నారు. పుస్తకాలు చదివినా వారే జీవితం ఎదిగారు. కావున విద్యార్థులు పుస్తకాలు చదివి నైతిక విలువలను పెంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు పలుస శంకర్‌గౌడ్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు ఈశ్వర్‌రెడ్డి,శ్రీధర్, ఇందిరమ్మ, బాలమ్మ, రమేష్, ఆంజనేయులు, శివాని పాల్గొన్నారు.



## విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించాలి



వ్యక్తిగత శుభ్రత పై సూచనలు ఇస్తున్న ఎంఈఓ

**బిజినేపల్లి, జనవరి 11 ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్యా ప్రాప్తి జరుగుతుందని ఎంఈఓ రఘునందన్ శర్మ అన్నారు. లట్టుపల్లి పరిధిలోని ఊరగడ్డ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంఈఓ మాట్లాడుతూ రఘునందన్ శర్మ మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రత పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. భోజనానికి ముందు చేతులను శుభ్రత క్రమ పద్ధతిగా చేస్తూ తప్పనిసరిగా చేతి శుభ్రత పాటించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లట్టుపల్లి వైద్యాధికారి డా. టి. ప్రసన్న, డా. మేఘనారెడ్డి,ప్రధాన ఉపాధ్యాయులు వెంకటేష్, అయేషా బేగం, ఆరోగ్య కార్యకర్తలు టియాదగిరి ఎస్ విజయలక్ష్మి, ఆశాలు చంద్రకళ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఈవ్ టీజింగ్‌కి పాల్పడితే కఠిన చర్యలు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్

**వనపర్తి క్రైమ్ జనవరి 10 ప్రభాతవార్త :** కళాశాలలో, పాఠశాలలలో, బాలికల హాస్టల్ పరిసరాలలో ఈవ్ టీజింగ్ కి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని షీటీం హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని ఒకేషనల్ కాలేజీలో షీటీంఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలకు విద్యార్థిని, పాఠశాలలకు వెళ్లే చిన్నారుల పట్ల ఆకతాయిలు అసభ్యంగా ప్రవర్తించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్, బయటి ప్రాంతా లలో ఎక్కడైనా ఆకతాయిలు వేధింపులకు గురి చేస్తే వెంటనే డయల్ 100కి లేదా, షిటీం నెంబర్ 6303923211కి ఫోన్ చేయాలని సూచించారు. సమాచారం ఇచ్చినవారి వివరాలనుగోప్యంగా ఉంచుతామని ఎవరు భయపడాల్సిన అవసరం లేదన్నారు. ప్రధానంగా యువత ప్రస్తుత చట్టాలను దృష్టిలో ఉంచుకొని నడవడికను నడుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ రమేష్ షీటీం సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాలలో బ్యాటరీ చోరీలు

**ఖిల్లాఘణపురం జనవరి 10 ప్రభాతవార్త:** మండల పరిధిలో పలు గ్రామాలలో ట్రాక్టర్ల బ్యాటరీలు చోరీకి గురైనట్లు ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. కొందరు ప్రత్యక్ష సాక్షులు గ్రామస్తుల కథనం ప్రకారం శుక్రవారం అర్ధరాత్రి 12 గంటల తర్వాత మల్కిమియన్ పల్లెలో ఆగం కవితకు చెందిన దళిత బంధు ట్రాక్టర్ బ్యాటరీ చోరీకి గురైంది. అదే గ్రామంలో చౌరస్తాలో దుండగులు స్కోడా ఎర్ర కారులో నెమ్మదిగా వెళుతున్న దృశ్యాన్ని గ్రామస్తులు చేశారు. అప్పారెడ్డి పల్లి గ్రామంలో 3 బ్యాటరీలు మామిడిమడ గ్రామంలో మరో బ్యాటరీ చోరీకి గురైనట్లు గ్రామస్తులు తెలిపారు.మామిడిమడ గ్రామాల్లోని సీసీ కెమెరాలు కారు కనిపిస్తున్న నెంబర్ ప్లేట్ కనిపించక పోవడంతో గుర్తించడం కష్టతరంగా మారింది. పోలీసులు అన్ని గ్రామాలలో రాత్రి వేళలోపెట్రోలింగ్‌నిర్వహించాలనిమండలప్రజలు కోరుతున్నారు.

## ఎన్టీఆర్ కళాశాలలో ఉత్సాహంగా ప్రెషర్స్ డే వేడుకలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 10 ప్రభాతవార్త:** ఈ విద్యా సంవత్సరంలో మహబూబ్‌నగర్‌లోని ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ అండ్ పి.జి అటానమస్ కళాశాలలోని పి.జి. కోర్సులైన జువాలజి, కెమిస్ట్రీ , తెలుగులలో ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్లు పొందిన విద్యార్థినిలకు ఘన స్వాగతం పలుకుతూ జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ప్రెషర్స్ డే కార్యక్రమం ఉల్లాసంగా, ఉత్సాహంగా సాగింది. ఆట పాటలతో పిజి విద్యార్థులు అలరించారు. ఈ కార్య =క్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. వి.రాజేంద్రప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం పీజి ప్రథమ సంవత్సర విద్యార్థులను స్వాగతించే రోజు ఆనందంతో నిండి ఉందంటూ వారి ఆశాజనక భవిష్యత్తు కోసం నేను వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు.అలాగేపి.జిఅనంతరం ఉండే రీసెర్చ్ కోర్సులు, ఉద్యోగ,ఉపాధి అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. వీటిని మీరంతా అందిపుచ్చుకొని భవిష్యత్‌లో స్థిరపడాలని తెలియ జేసారు.ఈ కార్యక్రమంలో పి.జి. కోఆర్డినేటర్ డా.యం. ప్రవీణ్ కుమార్, తెలుగు విభాగాధిపతి డా.ఎన్.లక్ష్మినరసింహారావు, కెమిస్ట్రీ విభాగాధిపతి అనిత, అధ్యాపకులైన డా. హరిబాబు, శ్రీలత,నసీమ్ భాను,అదిబాతాజ్, ప్రభాకర్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని శవం లభ్యం

**వనపర్తి క్రైమ్ జనవరి 10 ప్రభాతవార్త:** వనపర్తి మండలం సవాయిగూడెం గ్రామ శివారులో కొత్త ప్లేట్ ఫారెస్ట్ ఏరియాలో శుక్రవారం ఒక గుర్తు తెలియని మగమనిషి శవము, వయసు సుమారు 40 నుంచి 50 సంవత్సరాలు మధ్య ఉండి, ఉడుగ చెట్టుకు ఆ వ్యక్తి దరించిన పంచె అంచు తో చెట్టుకు ఉరి వేసుకునట్లు పోలీసులు అనుమానిస్తున్నారు, శవం పూర్తిగా కుళ్లిపోయి, తెల్లని చొక్కా టీజీ ఫ్యాషన్ టైలర్ మార్కు కలిగిన డ్రెస్,నడుముకు ఎర్రని మొలతాడు, బ్రౌన్ కలర్ ఫుల్ డ్రాయర్, జేబీలో సున్నము డబ్బా, పొగాకు కలిగిన తెల్లని ప్లాస్టిక్ కవరు ఉన్నట్లు, శవము పక్కల బ్లూ కలర్ స్వెట్టర్ చలి కోర్టు, తెల్లని పంచ, నల్లని అద్దాలు పడి ఉన్నవనీ, ఇతను సుమారు 30 నుండి 40 రోజుల మధ్యలో చనిపోయినట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు, ఈ శవము అనుమానాస్పద స్థితిలో ఉన్నదనీ గుర్తు తెలియని మగ మనిషి శవమును ఎవరైనా గుర్తిస్తే వనపర్తి రూరల్ ఎస్సైకి 8712670613, సీఐకి 8712670611 సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

## యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**చిన్నంబావి, జనవరి10 ప్రభాతవార్త:**తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ టీచర్స్ ఫోరం చిన్నంబావి మండల శాఖ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖాధికారి వి. గణేష్‌కుమార్, ఎంపిఓ రామస్వామి, ప్రధానోపాధ్యాయులు రాజేందర్‌రావు చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ టీచర్స్ ఫోరం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ ఎమ్మార్సీ భవనం లో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా టిఎస్‌యుటిఎఫ్ చిన్నంబావి మండల అధ్యక్షులు భోగరాజు వెంకటేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సంఘము టిఎస్ యుటిఎఫ్ ఒక్కటే అని,అలాగే ఉపాధ్యాయులకు పెండింగ్ డిఎలు,పిఆర్‌సిలను వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ చిన్నంబావి మండల ప్రధాన కార్యదర్శి శివశంకర్, కోశాధికారి,బాలరాజు,ఉపాధ్యక్షులుపవన్‌కళ్యాణ్, సాలెహ, ఉపాధ్యాయులు రామకృష్ణ, దేవమ్మ, ఉమావతి, యాదయ్య, కెజిబివి ఉపాధ్యాయునిలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## అంగన్వాడి కేంద్రానికి భూమి పూజ

**మద్దూరు, జనవరి 10 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని పెదిరిపాడు లో శుక్రవారం రోజు అంగన్వాడి కేంద్రానికి వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ బీమ్లు భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మద్దూర్ తాసిల్దార్ మహేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, పురుషోత్తం, జంగం బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల ప్యాకెట్లు పంపిణీ

**మద్దూర్, జనవరి 10 ప్రభాతవార్త:** మద్దూరు మండల కేంద్రంలో శుక్రవారం బస్పారం బ్యాక్టీరియా ఎరువుల పంపిణీ కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ బీమ్లు పంపిణీ చేశారు. రూ. 50 ప్యాకెట్, రూ. 30 ప్యాకెట్ సబ్సిడీ తీసివేసిన తర్వాత రూ.20 పంపిణీ చేస్తున్నట్లు ఆయన మాట్లాడుతూ రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ నర్సింలు మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 18న హజ్ శిక్షణా శిబిరం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 10 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఈ నెల 18న రూబీ గార్డెన్‌లో హజ్ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేఖ్ ఫరీద్ అహ్మద్ శుక్రవారం ఒక ప్రకటనలలో తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని హజ్ యాత్రికులు ఈ శిక్షణా శిబిరాన్ని వినియోగించుకోవాలని సూచించారు. నిష్ణాతులైన ఇస్లామిక్ ఆధ్యాత్మిక గురువులు కౌరంపేట్ మదర్సా బాధ్యులు, జమా మస్జిద్ ఖతీబ్ తస్లీం అన్సారీ హజ్ యాత్రలో అవలంబించాల్సిన పద్ధతులను వివరిస్తారని ఆయన తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఎంపికైన హజ్ యాత్రికులు అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్‌కు చెందిన వారు ఉదయం 10 గంటలకు శ్రీపురం రోడ్డునగల రూబీ గార్డెన్ లో నిర్వహించే శిబిరానికి సకాలంలో హాజరు కావాలని కోరారు.


వార్త VAARTHA CLASSIFIEDS

FOR SALE

★ SALE: 175 Sq.yd. North East Corner Plot in Jadcherla KVMPT - Bangalore Highway: Call - 9948124949. (Ro.No.37375)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## కోర్టుకు హాజరైన అఖిలపక్ష నాయకులు

**నవాబ్‌పేట, జనవరి 10 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం, 2018లో ఉదండాపూర్ రైతుల పక్షాన మద్దతుగా నిలబడి ధర్నా చేసిన కేసులో ధర్నా చేసిన అఖిలపక్ష నాయకులు శుక్రవారం కోర్టుకు హాజరయ్యారు. 2018 సంవత్సరంలో ఉదండాపూర్ బాధితులకు నష్టపరిహారం పెంచాలని ధర్నా చేసిన నాయకులపై అప్పటి కెసిఆర్ ప్రభుత్వం కేసు నమోదు చేయడం జరిగింది. కేసులో ప్రస్తుత నాగర్ కర్నూల్ ఎంపీ మల్లురవి, రాంప్రసాద్, నిత్యానందం, మహమ్మద్ ఖాజా మైనోద్దీన్, రామ్ మోహన్, ఖయ్యూమ్, నంద కిషోర్, ఉమాయున్ తదితరులు నేడు కోర్టుకు హాజరు అయినారు. రైతుల పక్షాన నిలబడి న్యాయబద్ధంగా ధర్నా చేసినందున్న అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వ న్నీ కోరుతున్నారు ప్రభుత్వం ఉదండాపూర్ రైతులకు నష్టపరిహారం పెంచాలని, మాపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని అదే విధంగా ముంపు రైతులకు న్యాయ్యం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**మద్దూర్, జనవరి 10 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో శుక్రవారం మద్దూర్ తహసిల్దార్‌కు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు కమ్మర్ శంకర్ పార్టీ నాయకులు మెమోరండం ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు రైతు భరోసా కింద రూ. 15 వేల ఇస్తామని మేనిఫెస్టోలో జతపరిచారు. ఇప్పుడు మాత్రం రూ.12 వేలు ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు శంకర్ అన్నారు. కౌలు రైతులకు కూడా సంవత్సరానికి రూ.12 వేల ఇవ్వాలని అదేవిధంగా మ్యానిఫెస్టోలో జతపరిచినవి అమలులోకి తీసుకురాలేకపోయారు. కమిటీల పేరుచెబుతూ కాలం వెళ్లదీస్తున్నారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు సుజాత, కమ్మరి రాఘవేంద్ర చారి, చీపిరి హరీష్, ఉషప్ప యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బోనస్ డబ్బులు రైతుల ఖాతాలలో జమ చేయాలి

**నారాయణపేట టౌన్, జనవరి10 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం సన్న రకాల వరి పండించిన రైతులకు కొనుగోలు చేసిన ధాన్యనికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బోనస్ క్వింటల్ రూ. 500/లు వెంటనే రైతుల ఖాతాలలో జమ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ ఒక ప్రకటనలో కోరారు. సన్న రకాల వడ్లు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్ముకున్న రైతులకు ఇరువైనాల్గు గంటల్లో జమ చేస్తామని చెప్పి రైతులు వడ్లు అమ్ముకుని నెలలు గడుస్తున్నా రైతుల ఖాతాలలో డబ్బులు జమ కావడం లేదని అన్నారు. ప్రభుత్వం స్పందించి ఇప్పటికైనా బోనస్ డబ్బులు రైతుల ఖాతాలలో జామ చేయాలని అన్నారు. రైతు రుణ మాఫీ సాంకేతిక కారణాల వల్ల చాలామంది రైతులకు ఇప్పటి వరకు రుణమాఫీ కాలేదని అన్నారు. వెంటనే ప్రత్యేక సర్వే నిర్వహించి అర్హులైన రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

## టీటీడీ చైర్మన్ వెంటనే రాజీనామా చేయాలి

**- బీఎస్పీ కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షులు బొల్లి కురుమయ్య**

**కొల్లాపూర్, జనవరి10 ప్రభాతవార్త:** తిరుమల తిరుపతి దేవస్థాన చైర్మన్ వెంటనే రాజీనామా చేయాలని బీఎస్పీ కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షులు బొల్లి కురుమయ్య డిమాండ్ చేశారు. గురువారం కొల్లాపూర్ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాటాడుతూ దైవ దర్శనానికి వెళ్తే కనీస భద్రత కల్పించకుండా భక్తుల ప్రాణాలు తీస్తారా? అంటూ ప్రశ్నించారు. టీటీడీ అధికారుల నిర్లక్ష్యంతోనే స్వామి వారి భక్తులు మరణించారని, దీనికి టీటీడీ చైర్మన్ పూర్తి బాధ్యత వహించాలన్నారు. మరణించిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించి, టీటీడీలో ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. పాలక మండలి మొత్తం ఉత్తుత్తి ప్రచారానికే ప్రాధాన్యత ఇస్తూసామాన్య భక్తుల కోసంకనీస భద్రత కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు.

## ఎమ్మెల్యే ఇంటి ముందు ఆశ వర్కర్ల ధర్నా

**నారాయణపేట టౌన్, జనవరి 10 ప్రభాతవార్త :** ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ.18 వేల ఈ అసెంబ్లీ సమావేశంలోనే నిర్ణయించి అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుండి నారాయణపేట నియోజక వర్గం ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి నివాసం సివిఆర్ భవన్ కు చేరుకొని ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి వారు ప్రసంగిస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న ఆశా కార్యకర్తల పనికి తగ్గ వారితోషికం అంటూ అతి తక్కువ వేతనం ఇస్తూ ఆశాలను వెట్టిచాకిరికి గురి చేస్తున్నా యని విమర్శించారు. పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద భీమా వంటి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశాలకు పేమెంట్ పోస్టు కల్పించాలని ఏఎన్ఎం ప్రమోషన్లు కల్పించాలని ఏఎన్ఎం పోటి పరీక్షల్లో వెయిటేజ్ మార్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత 15 రోజుల సమ్మె హామీలను మరియు కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆశాల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు . గతంలో ఇచ్చిన హామీ మేరకు ఆశాలకు ఇన్సూరెన్స్ 50 లక్షలు, మరణించిన ఆశా కార్యకర్తల అంత్యక్రియలు ఖర్చు రూ.50 వేలకు సంబంధించిన జీవోలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యాలను కాపాడే విషయంలో 24 గంటలపాటు పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు సంవత్సరంలో 20 రోజుల వేతనంతో కూడుకున్న క్యాజువల్ లీవులు అమలు చేయాలన్నారు. తమ డిమాండ్లను ప్రభుత్వం ఆమోదించాలని లేనిపక్షంలో తమ డిమాండ్లు పరిష్కారం అయ్యేదాకా దశలవారీగా పోరాడతామని తెలిపారు. జనవరి 21న రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ల దగ్గరికి 10 కిలోమీటర్ల దూరం నుండి కలెక్టరేటుకు పాదయాత్ర చేస్తామని తెలిపారు . ఈ ధర్నాకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ మద్దతు తెలిపి మాట్లాడారు. ఆశాల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించేందుకు ముందుకు రావాలని కోరారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జోషి మాట్లాడుతూ ఆశా కార్యకర్తల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం నిర్ణయించి అమలు చేయాలన్నారు. అనంతరం ధర్నా దగ్గరికి వచ్చిన నారాయణపేట నియోజకవర్గం చిట్టెం పర్ణిక రెడ్డి ప్రతినిది, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సదాశివ రెడ్డికి వివిధ డిమాండ్లతో కూడుకున్న వినతి పత్రం అందజేశారు. సదాశివరెడ్డి స్పందిస్తూ సమస్యలన్నీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని పోతానని, వేతనంపెంచే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకపోవాలని ఎమ్మెల్యేను కోరతానని ఆయన ఆశలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ నేతలు అనురాధ, ఉమాదేవి, రాధిక, భాగ్యమ్మ, రేణుక, జ్యోతి మోనిక, శశికళ, అనురాధ, నాగమణి, రాధిక తదితరులతో పాటు వందమంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## షిఫా హాస్పిటల్, లేసర్ కీడ్నీ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**గద్వాల జనవరి10 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని 2వ రైల్వే గేట్, సమీపంలో నూతనంగా షిఫా హాస్పిటల్ లేసర్ కీడ్నీ సెంటర్‌ను ప్రారంభించారు. ఎమ్మెల్యే కి డాక్టర్ యండి షఫీక్ శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే హాస్పిటల్‌లో ఆపరేషన్ థియేటర్, వైద్య పరికరాలను పరిశీలించిన జరిగినది. గద్వాల ప్రాంతంలో దినదిన అభివృద్ధి చెందుతుంది. కొత్త టెక్నాలజీ ప్రజలు వివిధ రకాల ఆరోగ్య సమస్యల పైన హైదరాబాద్, కర్నూల్ వంటి ప్రాంతాలకు వెళ్లి చికిత్సలు పొందేవారు. కానీ ఇప్పుడు గద్వాలలో అన్ని రకాల రోగాలకు సంబంధించిన హాస్పిటల్, లేజర్ ల్యాబ్ రావడంతో ప్రజలకుఅందుబాటులో ఎన్ని రకాల సౌకర్యాలు లభిస్తున్నాయి. ప్రతి ఒక్కరు వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. భవిష్యత్తులో గద్వాల నియోజకవర్గం మీరు వ్యాపారం సంస్థలో రావాలి గద్వాల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ ఎంపీపీ విజయ్, కౌన్సిలర్స్ మురళి, సాయి, శ్యామ్‌రెడ్డి, నరహరి శ్రీనివాసులు, దౌలు, రామకృష్ణ శెట్టి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆంజనేయులు, నాయకులు గద్వాల తిమ్మప్ప ఆనంద్ గౌడు, ధర్మ నాయుడు, మోబిన్ సంగాల నర్సింహులు, కొత్తగణేష్, మధు, షాషా, ప్రవీణ్, మండలం యూత్ వైఎస్ ఉపాధ్యక్షుడు యోగి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

**పెద్దదిన్నె వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న అల్లంపూర్ ఎమ్మెల్యే**

**ఇటిక్యాల, జనవరి 10 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్దదిన్నె గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి జాతర బ్రహ్మోత్సవాలు కొనసాగుతుండగా శుక్రవారం అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు స్వామివారిని దర్శించుకునేందుకు ఆలయానికి చేరుకోగా అర్చకులు గ్రామస్తులు వారికి స్వాగతం పలికారు. అలాగేఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయ వ్యవ స్థాపక చైర్మన్ జయసింహయ్య ఎమ్మెల్యేను, బిఆర్ఎస్ నాయకులను స్వామివారి శేషవస్త్రాలతో సత్కరించారు.

**ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలు:** అల్లంపూర్ ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకునేందుకు పెద్దదిన్నె గ్రామానికి చేరుకొని స్వామివారిని దర్శించుకున్న అనంతరం ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక చైర్మన్ జయసింహయ్య, గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి సమస్యను తీసుకొచ్చారు. ఏడాది క్రితం గ్రామానికి దూరంగా అండర్ రైల్వే బ్రిడ్జి నిర్మించడం వలన రైల్వే ట్రాక్ అటువైపు ఇండ్లకు చేరుకోవాలంటే చాలా దూరం ప్రయాణించాల్సి ఉందని అందుకు మూతపడ్డ పాత రైల్వే గేట్ పక్కన కనీసం ద్విచక్ర వాహనం రాకపోకలకు అవకాశం కల్పించాలని అందుకు రైల్వే అధికారుల దృష్టికి తీసుకుపోయిమాసమస్యను పరిష్కరించాలనిఎమ్మెల్యేకు వివరించారు. అంతేకాక గ్రామంలోని గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు సందర్శించారు. చాలాఏళ్ల క్రితం నిర్మించిన ప్రభుత్వ పాఠశాల శిథిలావస్థకు చేరుకుంటుందని హెచ్ఎం కరేంద్రనాథ్ ఎమ్మెల్యేకు వివరించారు. దీంతో 3 తరగతి గదులను ఎమ్మెల్యే పరిశీలించారు. అలాగే పాఠశాల తరగతుల విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే బెంచి పై కూర్చుని విద్యార్థులతో ముచ్చటించారుఅలాగే పాఠశాల గేటు నుండి300 మీటర్ల దూరం విద్యార్థులు పాఠశాలకు వచ్చేందుకు ఇబ్బందులు ఉన్నాయని ఆ రోడ్డుపై సిసి రోడ్డును మంజూరు చేయాలని కూడా హెచ్ఎం కరేంద్రనాథ్ ఎమ్మెల్యేను కోరారు. అనంతరం ఎమ్మెల్యే విజయుడు హెచ్ఎం కరేంద్రనాథ్ శాలువాతో సత్కరించారు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు వావిలాల రంగారెడ్డి, అనంతరెడ్డి, కిషోర్, స్థానిక గ్రామ నాయకుడు వెంకటేశ్వర రెడ్డి, ఆదినారాయణ, చంద్రశేఖర్, జయన్న తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి

- వైష్ణవాలయాలకు పోటెత్తిన భక్తులు
- ఉత్తర దర్శనం.. సర్వపాపహరణం


ఉత్తరద్వారంలో స్వామివారిని దర్శించుకుంటున్న అడిషనల్ ఎస్పీ దంపతులు


వట్టెం వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి

**బిజినేపల్లి, జనవరి 11 ప్రభాతవార్త :** వైకుంఠ ఏకాదశి సందర్భంగా వైష్ణవాలయాలకు భక్తులు పోటెత్తారు. వట్టెం, బిజినేపల్లి, గంగారం, పాలెం ఆలయాల్లో ఉత్తర ద్వారం గుండా విష్ణుమూర్తిని దర్శించుకునేందుకు శుక్రవారం తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాల దగ్గర బారులు తీరారు. పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు ఉత్తరద్వార దర్శనం కల్పించారు. ప్రధాన అర్చకులు మాట్లాడుతూ ఈ రోజున విష్ణువును దర్శించుకుంటే వైకుంఠ ప్రాప్తి లభిస్తుందని భక్తుల నమ్మకం అన్నారు. శ్రీమహావిష్ణువు గరుడ వాహనారూఢుడై, మూడు కోట్ల మంది దేవతలతో కలిసి భూలోకానికి వచ్చి భక్తులకు దర్శనమిస్తాడు కాబట్టి ఈ ఏకాదశికి ముక్కోటి ఏకాదశి అనిపేరు వచ్చిందని అష్టాదశ పురాణాల ద్వారా తెలుస్తోంది అని వివరించారు. ఆలయాల వద్ద పోటెత్తిన భక్తులను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

**చిన్నచింతకుంట, జనవరి 10 ప్రభాతవార్త:** ముక్కోటి దేవతలు శ్రీమహావిష్ణువుని కలుసుకునే పవిత్రమైన రోజు ముక్కోటి ఏకాదశి ఈ పర్వదినాన ఉత్తర ద్వార దర్శనం సర్వపాపహరణం అంటూ భక్తులు విశ్వసిస్తారు. శుక్రవారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి ప్రధాన ఆలయంలో ఉత్తరద్వార దర్శనాన్ని అందమైన పూలతో ఏర్పాటు చేశారు. శ్రీదేవి భూదేవి సమ్మేతుడైన శ్రీనివాసుడి ఉత్సవ విగ్రహాలను ఉంచి వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు ఉత్తర ద్వారా దర్శనంద్వారా స్వామివారిని దర్శించుకుని పునీతుల య్యారు. శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అడిషనల్ ఎస్పీ రాములు దంపతులు ఉత్తర ద్వార దర్శనంతో స్వామివారికి మొక్కులు చెల్లించారు. అనంతరం శ్రీ కురుమూర్తి స్వామి దర్శించుకుని వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. ముక్కోటి ఏకాదశి పర్వదినాన శ్రీకురుమూర్తి స్వామి దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతమని అడిషనల్ ఎస్పీ తెలిపారు. దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి పాలకమండలి సభ్యులు ఉత్తర ద్వార దర్శనంతో స్వామివారిని దర్శించుకున్నారు. ముక్కోటి ఏకాదశి పర్వదినానమండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రధానాలయాలు భక్తులతో సందడిగా మారాయి.


వట్టెం ఆలయంలో భక్తుల సందడి

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి

**-డిటిఓఎల్ చిన్న బాలు నాయక్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి10 ప్రభాతవార్త:** ప్రతి ఒక వాహనదారుడు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, లేనియెడల కఠిన చర్యలు తప్పవని డిటిఓఎల్ చిన్న బాలునాయక్ అన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని డిటిఓ కార్యాలయంలో జాతీయ రహదారి మాసోత్సవాల సందర్భంగా వాహనదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యంతాగి వాహనాలను నడపవద్దన్నారు. మైనర్లకు తల్లితండ్రులు వాహనాలు ఇవ్వరాదని, మైనర్‌లు వాహనాలు నడిపితే వారి తల్లితండ్రులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. టూ వీలర్ నడిపే వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్‌ను ధరించాలని, ఫోర్ వీలర్ వెహికల్ నడిపేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, వాటిని అధిగమించోద్దని, వాహనాలకు ఏమైనా జరిగిన తిరిగి చేయించుకోగల అవకాశం ఉంటుందని, అదే మనిషి ప్రాణాలకు, మనిషి అవయవాయాలకు ఏమైనా జరిగితే తిరిగి చేయించుకునే అవకాశం లేదు కాబట్టి వాహనదారులందరూ జాగ్రత్తగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరాలని డిటిఓ చిన్నబాలు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ మహేష్, మనోజ్ కుమార్, కానిస్టేబుల్ నరసింహులు, కృష్ణ, వరుణ్ ప్రసాద్, నిరంజన్, అంజి తదితరులు పాల్గొన్నారు.


రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న డిటిఓ ఎల్ చిన్న బాలు నాయక్

## గిరి ప్రదక్షిణకు తరలిరండి

**శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి**


విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న దేవస్థాన చైర్మన్

**చిన్నచింతకుంట, జనవరి10 ప్రభాతవార్త:** తిరుమల తిరుపతి వెంకటేశ్వరుడిగా, పల్లె ప్రజల ఆరాధ్య దైవంగా కొలవబడుతున్న శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న గిరి ప్రదక్షిణకు జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి హిందువులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం తన చాంబర్‌లో పాలకమండలి సభ్యులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హిందువులను సంఘటితం చేసేందుకు గాను విశ్వ హిందూ పరిషత్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గిరి ప్రదక్షిణకు దేవస్థాన ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేపట్టనున్నట్లు అని తెలిపారు. ఈ గిరి ప్రదక్షణతో శ్రీ కురుమూర్తిస్వామి ఆలయ విశిష్టత రాష్ట్రవ్యాప్తంగాప్రాచుర్యం పొందుతుందని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల వల్ల స్వామివారి పుణ్యక్షేత్ర విశిష్టత ప్రతి ఒక్కరికి తెలుస్తుందన్నారు. అయోధ్యలో శ్రీబాలరాముని ప్రతిష్ట రోజున శ్రీకురుమూర్తిస్వామి ఆలయంలో గిరి ప్రదక్షిణ నిర్వహించడం శుభ పరిణామమన్నారు. ప్రతి పౌర్ణమిరోజున అరుణాచలంలో నిర్వహిస్తున్న గిరిప్రదక్షిణ అలాగే ప్రతి అమావాస్యకు శ్రీ కురుమూర్తి స్వామి ఆలయంలో గిరి ప్రదక్షణ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి హిందువులో ఆధ్యాత్మిక చింతన పెరిగేలా ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. ప్రతి అమావాస్యకు నిర్వహించే గిరి ప్రదక్షిణకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతంచేయాలన్నారు. శనివారం నిర్వహించే గిరి ప్రదక్షిణకు తరలివచ్చే భక్త జనానికి భోజన ఏర్పాట్లు కూడా చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈగిరి ప్రదక్షణకు స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సీత దయాకర్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, దేవస్థాన మాజీ చైర్మన్లు, మాజీ పాలకమండల సభ్యులు హాజరవుతున్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలోపాలకమండలి సభ్యులు ఉంద్యాల శేఖర్, బాదం వెంకటేశ్వర్లు, గౌని రాము, కమలాకర్, భాస్కరాచారి, నాగరాజు, వన్నాడ రాములు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీ మంత్రి లక్ష్మారెడ్డి భరోసా

**జడ్చర్ల , జనవరి 10 ప్రభాతవార్త:** జడ్చర్ల మండలంలోని పోలేపల్లి గ్రామానికి చెందిన హుస్సేన్ నర్సిములు గుడిసె ప్రమాదవశాత్తు కాలిపోయి సర్వసం కోల్పోయారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ల'క్ష్మారెడ్డి బాధిత కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సాయం ప్రకటించగా జడ్పీ మాజీ వైస్‌చైర్మన్ కొడుగల్ యాదయ్య, పిఎసిఎస్ చైర్మన్ సుదర్శన్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, నాయకులు ఇంతియాజ్ ఖాన్, లక్ష్మీశంకర్ నాయక్, శ్రీకాంత్, బాధితుడి హుస్సేన్ నర్సింలు కుటుంబానికి ఆర్థిక సహాయంగారూ.5000, క్వింటాల్‌బియ్యం అందజేశారు. కార్యక్రమంలో కరాటే శ్రీను, గ్రామమాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, అశోక్, రఘు తదితరులు పాల్గొన్నారు.


ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే మహిత మల్టి స్పెషాలిటీ ఆసుపత్రి లక్ష్యం: జనరల్ సర్జన్ డాక్టర్ యశోద భాయి**


వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, జనవరి 10 ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంత పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే మహిత హాస్పిటల్ లక్ష్యమని జనరల్ సర్జన్ డాక్టర్ యశోద భాయి పేర్కొన్నారు. శుక్రవారం కల్వకుర్తి మండలం తర్నికల్ తండాలో మహిత మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో దాదాపు 250 మందికి వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా వైద్య సేవ చేయడమే మా లక్ష్యమని కన్సల్టెంట్ సర్జన్ డాక్టర్ యశోద బాయి అన్నారు. తాము కల్పిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగ పరచుకోవాలని ఆమె పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యాల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సురేష్ క్రిటికల్ కేర్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది షేక్ ఏజాస్, కిరణ్ హాస్పిటల్ సిబ్బంది, ప్రేమ్, అజహర్, శివ, నరేష్, కర్ణాకర్, సాయి, హరి, తులసిరామ్, సాయి కృష్ణ, నాను, గీత ,మేరీ, దామిని, గ్రామమాజీ సర్పంచ్‌లు సోమ్లా నాయక్, ఆర్.రాజు, వార్డు సభ్యులు గుండియా నాయక్, లక్ష్మణ్ నాయక్, సక్రు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**కృష్ణ, జనవరి 10 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా, కృష్ణ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు విద్యార్థులు ఉపాధ్యాయులై ఉపాధ్యాయ, ఉన్నతా ధికారుల పాత్రలను పోషించి స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. మండల విద్యాధికారి మాట్లా డుతూ అన్ని వృత్తులలో కెల్లా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని అందుకుగాను నీతి నిజాయితీగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, ఒక్కరోజు ఉపాధ్యాయ పాత్ర పోషించడం వలన రోజువారి ఉపా ధ్యాయుల కష్టనష్టాలను ఈరోజు ప్రత్యక్షంగా చూడగలిగారని అందుకుగాను, జీవితంలో కూడా మీరు నీతి నిజాయితీగా కష్టపడి చదవాలని, పదవ తరగతిలో మంచి మార్కులు సంపాదించే తల్లిదండ్రులకు అటు గ్రామానికి మంచి పేరు తేవాలని సూచిం చారు. జిల్లా కలెక్టర్‌గా సఫియా బేగం, జిల్లా విద్యాధికారిగా పి ఆకాష్, మండల విద్యాధికారిగా స్ఫూర్తి, ప్రధానోపాధ్యాయులుగా కీర్తనలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు బి.కిషోర్‌కుమార్, మండల విద్యాధికారి నిజాముద్దీన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను సన్మానించిన జిల్లా విద్యాధికారి

**నారాయణపేట టౌన్, జనవరి 10ప్రభాతవార్త :** సమగ్ర శిక్షలో 12 సంవత్సరాలుగా పనిచేస్తూ అందరి మన్ననలను పొందుతూ, బడిబాటి పిల్లలను బడులు చేర్పిస్తూ, పాఠశాలకు, మండల విద్యా వనరుల కేంద్రానికి వారధిగా పని పనిచేశారు. 2024 డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్‌గా సెలక్ట్ అయినా ఉసేనప్ప, రమేష్‌లను శుక్రవారండిఈఓ సన్మానించారు. అనంతరం డీఈవో మాట్లాడుతూ బాధ్యతగా పనిచేస్తూ మరింత గుర్తింపు పొందాలన్నారు.

## అట్రాసిటీ కేసుపై విచారణ చేపట్టిన డిఎస్పి

**ఊర్కొండ, జనవరి 10 ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై కల్వకుర్తి డిఎస్పి వెంకటేశ్వర్లు శుక్రవారం విచారణ చేపట్టినట్లు ఊర్కొండ ఎస్సై వీరబాబు తెలిపారు. ఎస్సై వీరబాబు తెలిపినవివరాల ప్రకారం ఊర్కొండకు చెందిన ప్రేమయ్య ఊర్కొండపేట శివారులోని మైసమ్మ గుట్టపై రాతి కడ్డీలు తీస్తు జీవనోపాధి పొందుతున్నారు. అక్కడే వడ్డెర పనిచేస్తున్న అల్లాజీ మధ్య ఘర్షణ చోటు చేసుకున్నదని ప్రేమయ్య ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగాశుక్రవారం కల్వకుర్తి డిఎస్పి వెంకటేశ్వర్లు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టినట్లు ఎస్సై వీరబాబు తెలిపారు.

## అర్హులైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇల్లు

**వెల్దండ, జనవరి10 ప్రభాతవార్త:** గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఉప కార్య నిర్వహణ ప్రజాపరిషత్ అధికారి గోపాల్ అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల సర్వే సమీక్ష సమావేశానికి జిల్లా అధికారి గోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు ఇతర సిబ్బందితో సమీక్షించి పలు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మొదటగా ఇల్లు లేని లబ్ధిదారుని గుర్తించాలని ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలోఎంపీడీవో సత్యపాల్‌రెడ్డి, మండల పంచాయతీ అధికారి లక్ష్మణ్, ఇన్చార్జ్ సూపరింటెండెంట్ రేవంత్‌రెడ్డి ఉన్నారు.

## తహసీల్దార్‌కు బిజెపి నాయకుల వినతి

**నారాయణపేట టౌన్, జనవరి 10 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు సంజీవ్ గౌడ్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎలాంటి ఆంక్షలు లేకుండా మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా రెండు లక్షల రుణమాఫీ చేయాలన్నారు. రైతు భరోసా కౌలు రైతులకు కూడా వర్తింపచేయాలన్నారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా రైతు భరోసా ఎక రాకు 15 వేల రూపాయలు అందించాలన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో వెంటనే అమలు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలను అందించాలన్నారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రం తాసిల్దార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు వెంకటయ్య, గోపాల్ రావు, నబితోబాటు నాయకులు రైతులు ఉన్నారు.

## యత్మతాపూర్ పీఎస్‌లో సంక్రాంతి వేడుకలు


సంక్రాంతి సంబరాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు

**తాడూరు, జనవరి10 ప్రభాతవార్త:** తాడూరు మండలంలోని యత్మతాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు ముగ్గుల పోటీలు, పతంగుల పండుగలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈసందర్భంగా హెచ్ఎం ప్రసన్నలక్ష్మి విద్యార్థులకు పండుగ ప్రాముఖ్యతపై వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సమత పాల్గొన్నారు.

## గీతాంజలి పాఠశాలలో ముగ్గుల పోటీలు



గీతాంజలి కిడ్స్ ప్రైమరీ స్కూల్లో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

**నాగర్‌కర్నూల్, జనవరి 10 ప్రభాతవార్త:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ గీతాంజలి కిడ్స్ ప్రైమరీ స్కూల్లో విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు సంక్రాంతి సంబరాలునిర్వహించారు. విద్యార్థులు ముగ్గుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచి క్రియేటివిటీతో కూడిన ముగ్గులకుబహుమతులు అందజేసినట్లు పాఠశాల యాజమాన్యంప్రకటించింది. ఈ సందర్భంగాపాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులకు సంక్రాంతి యొక్క ప్రాధాన్యత పండుగ విశిష్టతను తెలిపేందుకు ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు తెలిపారు.

## సంక్రాంతి ముగ్గుల పోటీలు

**కల్వకుర్తి, జనవరి 10 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొనివిద్యార్థినీలకు ముగ్గులపోటీలు నిర్వహించారు. విద్యార్థులు రంగులతో చక్కని కళాత్మకమైన ముగ్గులు వేసి ఆనందం వ్యక్తం చేశారు. సంక్రాంతి పండుగ మరియు ముత్యాల ముగ్గుల ప్రాముఖ్యత గురించి ప్రిన్సిపాల్ రామిరెడ్డి విద్యార్థులకు తెలియజేశారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన విద్యార్థినీలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వేణు, సదానందంగౌడు, మల్లేష్, భీమేష్, శ్రీనివాస్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**మహబూబ్‌నగర్, జనవరి 10 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆదర్శ పిజి అండ్ కంప్యూటర్ సైన్స్ కళాశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తమలో ఉన్న కళలను ప్రదర్శిస్తూ ముగ్గుల పోటీలలో పాల్గొని సాంప్రదాయ ముగ్గులతో అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ కళాశాల కోశాధికారి అరుణ్ కుమార్‌రెడ్డి, ఎంబీఏ కళాశాల హెచ్ఓడి డా. జాయిస్, కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

